యిన తాళి క్రింద తయారయిన కాంగ్రెస్ నాయకుల బెదిరింపును అవతలకు నెట్టి నైజాం దేశాలలోని తన స్నేహితుల సాయంతో ఆయుధ సేకరణకు విపరీతమైన ప్రయత్నాలు చేస్తున్నాడు.

దిగువయిస్తున్న సమాచారమంతా, అతి విశ్వాసనీయమైనవర్గాలద్వారా సేకరించబడింది.

నిజాంయొక్క రెగ్యులరు సైన్యాలసంఖ్య నేడు 50,000 ఉంది. మొత్తం సైన్యం 11

హైదరాబాద్

బెటాలియనులక్రింద విభజించారు. అందులో బెటాలియనులు అశ్వికదళం. మొత్తం సైనిక ఉద్యోగాలలో నూటికి 5 గురుమాత్రమే హిందువులు. మిగతావారంతా ముస్లిములే.

ఇదివరలో రెగ్యులర్ సైన్యంగా లెక్కింపబడని సాయుధమూకలు-సర్ఫ్ కాస్ 8000 - ...గాస్ 6000 - నిజాం 12000 - మొత్తం ...3000 మంది, రెగ్యులర్ సైన్యంక్రింద మార్చబడ్డారు.

ఈ సైన్యం అతినవీనాయుధాలయిన 303 ...శి, స్టెన్, టామీ, బ్రెన్, తుపాకులచే ...యుధులుగా చేయబడ్డది నైజాం సైన్యం - ...లిక, బరువు టాంకులు 150; పెద్దతుపాకు...లు మోసుకుపోయే, సాయుధశకటాలు - ...బాంబరు విమానాలు 50; తగిన సంఖ్యలో ...మాన వ్యతిరేక శతఘ్నులు, టాంకు ...ధ్వంసక తుపాకులు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం సైన్యంలో రెండు బెటాలి

మిలిటరీ వ్యయం 12 కోట్లకు పెంచబడింది.

యుద్ధానికి తుపాకులు, టాంకులు విమానాల తయారీ!

...ల సంస్థాన సరిహద్దుల్లో హైదరాబాదు ...ద్యోగస్థుల అజమాయిషీక్రింద ఉంచబడ్డాయి ...హద్దుల ముట్టడించే ఇండియన్ యూని



యన్ సైన్యాల్ని, చెదరగొట్టే బాధ్యత యీదళాల కివ్వబడింది.

ఆయుధసేకరణకని - ఆయుధ నిర్మాణాని కవసర

నేడొక - -

మయిన కర్మాగారాల కొనుబడికి 6 కోట్లు ప్రత్యేకించబడ్డాయి. యీ మొత్తం విలువకు సరిపడే బంగారం నైజాం, తనసొంత బొక్కసాన్నుండి యిచ్చినట్లు తెలుస్తున్నది.

నైజాంకు, కావలసిన ఆయుధ కర్మాగారాలు, ఆయుధాలు, పాకిస్తాన్, గోవాలు ఇతర యూరపియన్ దేశాలలోని, అమెరికాలోని నవాబుయొక్క సామ్రాజ్యవాదమిత్రుల- యజమానులద్వారా కొనబడుతున్నవి.

ఉన్నత స్థానంలోవున్న మిలిటరీ ఉద్యోగి ఒకరు, బడ్జెటులో సైనికవ్యయంక్రింద ఖర్చు మొత్తం 12 కోట్లువరకు పెంచబడిందని నాకు తెలియచేశారు. ప్రభుత్వం, అధికారయుతంగా, సైన్యకావసరాలకు ఖర్చు పెట్టు సంఖ్య కేవలం మొత్తంగా, ఇంతకన్న చాల తక్కువగా ప్రకటిస్తున్నది. అసలు ఖర్చు పెట్టే 12 కోట్ల సంఖ్యను అతి రహస్యంగా అట్టిపెట్టారు.

పాకిస్తానుకు అప్పు

బీదర్ విమానాశ్రయంలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రితో నింపిన విమానాలు దిగుచున్నవన్న వార్తలు యథార్థమైనవి, చాలా విచిత్రమైనవిన్నీ. ఈ విమానాలద్వారా బరువు తుపాకులు, ఆయుధాలు తయారుచేయు యంత్రాలు, లేతులు, ఆయు

సైనిక శిబిరం

ధాలు సరిచేయు యంత్రాలభాగాలు, వగైరా నిత్యం దిగుమతి చేయబడుతున్నాయి. (మిగతా 21వ పేజీలో)

...ధ్ర యువజన ఫెడరేషన్ పక్షపత్రిక
...పుటి 2 – సంచిక 13 * సెప్టెంబరు 5, 1948
నవయుగ

సంపాదకీయం

జరుగనున్న రాజ్యాంగపరిషత్తు సమావేశం అతిముఖ్యమయింది. ఈ సమావేశంలో భారతదేశం బ్రిటిషుకామన్‌వెల్తులో భాగస్వామిగా యుండాలా లేక సర్వస్వతంత్ర దేశంగా యుండాలా అన్న ప్రధానసమస్య నిర్ణయింపబడనున్నది.

భారత రాజ్యాంగ ప్రణాళిక ముసాయిదాలో, భారతదేశానికి బ్రిటిష్ కామన్‌వెల్తుకు ఉండవలసిన లేక ఉండే సంబంధ బాంధవ్యా సమానత్వంతో ఇచ్చి పుచ్చుకునే స్థితిలో, మెలిగేది, కాదు. అందుచేత పూర్వపు సహచర్యంవలె మరణావస్థకు నెట్టే సహచర్యం మాత్రమే ఇది." (ప్రపంచం - ఇండియా పుస్తకంనుండి) అని భారతీయుల పదే - పదే హెచ్చరించిన 'నెహ్రూ' "భారతదేశం బ్రిటిషు కామన్‌వెల్తునుండిబయటపడుతుందా? లేదా ?" అన్న స్పష్టమైన ప్రశ్నకు కేంద్ర పార్లమెంటులో జవాబు చెప్పక, అది రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించవలసి ఉంటుందని దాటేశాడు.

యన్‌జాక్ - 'రాజును దేముడు రక్షించుగాక' అనే గీతాలు తిరిగి వినిపించుతూనే యున్నాయి. ప్రభుభక్తి పరాయణులుగానే మన గవర్నర్లు, వైస్రాయి, మున్నగు ఉద్యోగస్థులు ప్రతిజ్ఞలు తీసుకొంటూనే యున్నారు. కామన్‌వెల్తులో ఒక భాగంగానే ఇండియాను అట్టిపెట్టి, ఆగ్నేయ ఆసియా దేశాలపై, బ్రిటన్ పెత్తన నిర్వహణలో భారతదేశానికి కీలకస్థాన మేర్పరచారు. ఈ ప్లాను ప్రకారమే బర్మా, మలయాలలోని స్వతంత్రోద్యమాల నిర్మూలనకు పటాలాలు దొర్లింప

ఇండియా బ్రిటిషు కామన్‌వెల్తునుండి వైదొలగాలి

లనుగూర్చిన, ఏ ప్రకటన తీసికొనిరాలేదు. కేంద్ర మంత్రివర్గపు అభీష్టాన్ని అనుసరించే భవిష్యత్తులో తేల్చవచ్చునని యీ ముసాయిదాలో యీ సమస్యను వదలివేయబడిందని తెలుస్తుంది. "భారతదేశంయొక్క బలహీనత అంతుమూలమున అత్యవసరమైన విదేశీయ సహాయం, రక్షణ కొన్నిసంవత్సరముల వరకయినా, బ్రిటిషు కామన్‌వెల్తులో నేటి సంబంధాలను తెగగొట్టుకొనరాదనే దృక్పథాన్ని, కాంగ్రెస్ నాయకులలో కల్గిందని "టైమ్సు ఆఫ్ ఇండియా" పత్రిక తెలియచేసింది.

"కామన్‌వెల్తులో సభ్యత్వమున్న సర్వస్వతంత్రానికన్న తక్కువయినదిగాదు. నిజానికి - కామన్‌వెల్తులో సభ్యత్వం, సర్వస్వతంత్రంకన్న హెచ్చయింది." అని యూనియన్ ఆర్థికమంత్రిగాయున్న కాలంలో "షణ్ముఖంచెట్టి" సెలవిచ్చాడు. (లండను ఉపన్యాసం, 1948, జూలై 19)

భారత ప్రభుత్వ రాజ్యాంగసలహాదారుడు సర్. బి. యన్. రావు, ఆగస్టు 13 వ బ్రసెల్సులో పత్రికా ప్రతినిధులచర్చలో "ఇండియా నేడు ఎదుర్కొన్న తీవ్ర సమస్యలకుతోడు, బ్రిటిషు కామన్‌వెల్తునువదలి అదనపు సమస్యలను తెచ్చిపెట్టుకొనుట కవకాశం లేదు"అని ప్రకటించాడు.

"బ్రిటిషు సామ్రాజ్యంతో సహచర్యం, చాలా అపాయమైంది. ఈ సహచర్యం

భారతదేశం బ్రిటిషు కామన్‌వెల్తునుండి బయటపడదని అధికారయుతమైన ప్రకటన మాత్రం చేయబడలేదు. కాని తెరవెనుక జరుగవలసినదంతా నిర్ణయింపబడింది. ఇందుకు ప్లానులన్నీ తయారుచేసి, తద్వ్యతిరేక ప్రజాభిప్రాయాన్ని నిర్బంధములో తుడిచివేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు నిర్ణయం తీసికొనుటకు ఆగస్టులో సమావేశమవనున్న, రాజ్యాంగ పరిషత్తు సమావేశం వాయిదా వేయబడింది. ఇదే విధంగా బ్రిటన్‌లో జరుగవలసిన కామన్‌వెల్తు ప్రధానుల సమావేశంగూడ వాయిదా వేయబడింది.

రెండవప్రక్క ఇండియా కామన్‌వెల్తులో యుండుటవల్ల వచ్చే 'లాభాలగూర్చి' బ్రిటనులోని లేబరు సామ్రాజ్యవాదులు, ఇండియాలోని వారి మిత్రులు పాట పాడుతున్నారు. మరియొక్క ప్రక్క కామన్‌వెల్తుతో సర్వ సంబంధాలు తెంచుకోమని ఆందోళన చేస్తున్న పార్టీలపైన, ప్రజాసంస్థలపైన, ఫాసిస్టు నిర్బంధ విధానం కేంద్రీకరించబడింది.

ఒకప్రక్క భారతదేశం సర్వ స్వతంత్రం పొందిందని మన ప్రభువరేణ్యులు, ప్రకటనలు చేస్తూనే యున్నారు. రెండవప్రక్క బానిసదేశంవలె జార్జిరాజు, జన్మదినోత్సవాన్ని అన్ని హంగమాలలో జరుపుతూనే యున్నారు. ఆగస్టు 15 నుండి వదలిపెట్టామని చెబుతూ వచ్చిన సామ్రాజ్యవాదుల జండా, యూని

బడుతున్నాయి. భారత విమాన, నావికా కేంద్రాలను,సామ్రాజ్యవాద మిలిటరీ ప్రయోజనాలకు ఉపయోగించుకొనుటకు, సర్వసౌకర్యములు ఇవ్వబడ్డాయి.

మరియొక ప్రక్క దేశంలో పరిశ్రమలు జాతీయంచేయుటకు మన ప్రభుత్వం తిరస్కరించింది. విదేశపెట్టుబడిదార్ల నమ్మకాన్ని చూరగొనుటకు, కార్మిక ఉద్యమంపై క్రూర నిర్బంధం ఉపయోగించింది. ఇండియాలోని

(మిగతా 23 వ పేజీలో)

'వచ్చేసిన స్వాతంత్ర్యం'



'శంకర్ వీక్లీ' నుంచి

నైజాం రొమ్మున నిప్పులకుంపటి 'పాల్వంచ'

[నైజాం నాజీ రాక్షసులు పాల్వంచపై దాడులుజరిపేసరికి సర్వస్వతంత్రం ప్రకటించిన స్టేటుకాంగ్రెసువారు ప్రజలను వదలి పారిపోవటం, కోయప్రజలు ఆంధ్రమహాసభ వాలంటీర్ల సహాయంతో నైజాం కసాయిశత్రులను ఎదుర్కొంటున్న విషయం మా పాఠకులకు విదితమే]

మధిరతాలూకా అశ్వారావుపేట నుంచి కల్లూరువరకువెళ్ళే మిలిటరీ లారీలు సమీప ప్రాంతంలోఉన్న మేకలమందలపైబడి ఎత్తుకుపోవటం మామూలైంది. ఇలా 200 పైగా జీవాలను ఎత్తుకపోయారు. చివరకు 300మంది ప్రజలు ఆంధ్రమహాసభ వాలంటీర్లసాయంతో 12-7-48 తేదీన రోడ్డుమీద మాటుపెట్టి 20 మంది రజాకార్లున్న లారీని గోతిలో పడవేశారు. వెంటనే ప్రజాసైనికులు కాల్పులు సాగించారు. 5 గురు రజాకార్లు వెంటనే చచ్చారు. వెనకనుంచి శత్రువుకు అదనపు సహాయం రావటం గమనించి దళసభ్యులు, ప్రజలు మాయమయ్యారు. దళసభ్యులున్నారేమోనని మూడు వందలు రౌండ్లుదాక కాల్చుకుంటూ గోతిలో పడ్డ లారీని లేపుకొని పోయారు. దీంతో హడలుపుట్టి ఎక్కువ బలంతో మాత్రమే రావటం మొదలెట్టారు. మేకల సంగతి దేముడెరుగు. రోడ్డువెంట వెళ్ళే వాళ్ళకు ప్రాణసంకటమవుతోంది. 24-7-48న తిరిగి ప్రజాసైనిక్లు రోడ్డుకు మాటుపెట్టి లారీలను అటకాయించారు. ముగ్గురు కసాయీలు యమపురికి పంపబడ్డారు. ఈ సంఘటన పిమ్మట తిరిగి ఆ రోడ్డువెంట మిలటరీరాకపోకలు చాలా అరుదుగయినాయి. ప్రజలను రోడ్లను విధ్వంసంచేసి ప్రజాసైనికుల సహాయంతో ఆభూభాగంలో పైరులువేస్తున్నారు.

అశ్వారావుపేటనుండి వైరాకుపోయే రోడ్డుకూడా ఇలాగే అయింది. రోడ్డుప్రక్కన ముష్టిమండ గ్రామంలో 100 మంది మిలటరీ క్యాంపుపెట్టింది, పాల్వంచ ప్రజారాజ్య స్థాపనతో భయంపుట్టి క్యాంపు ఎత్తివేసుకుని పారిపోయింది. ఇంకా వారి తొత్తులు గుండాలు రజాకార్లుమాత్రం 'చూసుకో' అని వదురుతోంటే 10-7-48న దాడిచేసి 10 మందిని నాశనం చేశారు. దీంతో ఆ ప్రాంతమంతా శత్రువిముక్తమయింది. గూండాలకు భయపడి పోయిన ప్రజలు తిరిగి వస్తున్నారు.

ఇలాగే బూర్గంపహాడ్ లో బురాన్ సాహెబ్ అనే స్థానికగూండా ప్రజలపై అత్యాచారాలు చేస్తున్నాడు. ఇక్కడ క్యాంపుపెట్టి పల్లెపట్టులను దోపిడిలు చేస్తూంటాడు. ఒకరోజు అల్లుడితోసహా తుపాకులు తీసుకొని బయలుదేరాడు. ప్రజాసైనికులు పసికట్టి త్రోవనే పనిపట్టారు. అల్లుడు కొడుకు, యమపురికి వేంచేశారు. బురాన్ సాహెబు డొక్క బ్రద్దలైపోయింది. అయినా అలాగే అడవిలోకి పారిపోయాడు. వారి బండి ఎద్దులను తుపాకులను సామగ్రిని ప్రజలు స్వాధీనపర్చుకున్నారు. యీ పోరాటంతో నైజాం కుక్కలు తిరిగి అటు చూడటంలేదు. ప్రజలు తిరిగి వ్యవసాయ పనులు మొదలుపెట్టారు.

ముల్కనపల్లిలో 40 మందితో మిలటరీ క్యాంపు ఉంది. దానిచుట్టూ ప్రజలు కాపలా వేసి రహదారి బంద్ చేశారు. క్యాంపుతో సంబంధం పెట్టుకోవాలని పోవటానికి ప్రయత్నించిన ఒక వొకీలారు అమీన్ సాహెబ్ (ఫారెస్టు సబిన్స్పెక్టరు) వారి తాతలదగ్గర కెళ్ళారు. అమీన్ సాహెబు పోతూ పోతూ తన గుర్రాన్ని ప్రజాసైనికులకు బహుమానంగా ఇచ్చిపోయాడు. ఈ ఘటనలతో హడలెత్తి 10 మంది క్యాంపునుంచిబూర్గంపహాడ్ బయల్దేరితే త్రోవలో ప్రజాసైనికులు వారి పని పట్టారు. ముగ్గురు శత్రువులు నేలమట్టమయినారు. ఆయుధసామగ్రి ప్రజల వశమయింది. దీంతో ఇంకా భయపడి 16 రేచుకుక్కలను క్యాంపుకు కాపలా పెట్టారు. ప్రజలు అతి చాకచక్యంతో ఆహారంలో విషం కలిపేసరికి కుక్కలు, కుక్కల సర్దారాకడు పైలోకానికి వేంచేశారు. ప్రస్తుతం జీవచ్ఛవల్లా అదుట మటుకూ తుపాకులు పేల్చుకుంటూ ఎలారా బ్రతికేది రజ్వీ అని క్యాంపులోనివాళ్ళు జపం చేస్తున్నారు.

ఈవిధంగా పాల్వంచతాలూకాప్రజాప్రభుత్వానికి ప్రక్కలో బల్లెంగా తయారయింది.

భళి భళీ స్టేట్ కాంగ్రెస్!!

17-8-48 న స్టేట్ కాంగ్రెస్ నాయకత్వాన బంజరగ్రామంపై దాడి జరిగింది. శ్రీ లగడపాటి భద్రయ్యగారి యింట్లో భోజనంచేస్తున్న నిజాం ఆంధ్రమహాసభ కర్తల్ని 5 గురిని భద్రయ్యగారితోసహా పట్టుకుని, బూతులు తిడుతూ, నందిగామతాలూకా నెమలి గ్రామానికి తీసుకొనిపోయి స్టేట్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్బంధించారు. శిబిరాధిపతి అనంతవరం గంగరామయ్య నాయకత్వాన వాలంటీర్లు ఆంధ్రమహాసభ కార్యకర్తల్ని క్రూరంగా హింసించి, వారి చేతులనున్న 4 ఉంగరాల్ని, 530 రూ॥ల్ని కాజేశారు.

ఆ సాయంత్రమే తుపాకులు, ఈటెలు ధరించి మళ్లీ బంజరగ్రామంపై దాడిచేశారు. కనపడ్డ గ్రామస్తుల్ని విపరీతంగా కొట్టి బాదించారు. శ్రీ భద్రయ్యగారింటిని అల్లకల్లోలం చేసి; రు2000 విలువగల సామాను కొల్లగొట్టారు, ఊరంతా నానాభీభత్సం చేశారు. ఖైదీలను స్పెషల్ పోలీసు వారికి అప్పగించారు. ఆరాత్రి వారూ వీరూ కలసి ఖైదీలను దారుణంగా హింసించినట్లు తెలుస్తోంది.

19-8-48 న ఈ 6 గురతోపాటు, స్టేట్ కాంగ్రెస్ వారు పట్టుకుని హింసింపబడిన మరో ఇద్దరు కాందిశీకులతో సహా ఖైదీలను తిరువూరు పంపారు. ఖైదీలు దెబ్బలతో నడవలేక బాధపడుతున్నట్లు తెలుస్తోంది!

భయపడినవారిని నెమలి ఆఫీసుకుతీసుకొని (స్టేటుకాంగ్రెసు)వెళ్ళి రాజీనామా లిస్తున్నట్లు చిత్రించుతున్నారు! యిలా ఆఫీసుకు వెళ్ళిన నంబూరు శ్రీహరిరావు అనే ఒకపార్టీ సానుభూతిపరునితో సంతకం పెట్టించుకొని వంద రూపాయలు ఆ క్షణమే తీసుకొని ఇకముందు కమ్యూనిస్టులతో ఎట్టి సంబంధం పెట్టుకున్నా 500 రూపాయలు యివ్వవలసియుంటుందని సెక్యూరిటీ వ్రాయించుకున్నారు. యిలాగే బోడింపూడి తిరుపతయ్య, నూకల గోపయ్యలు ఆఫీసుకు వెళ్ళితే, చెరి రు 40 లు యివ్వమన్నారు. ఇలాగే నంబూరు వరదయ్యగారిని 400 రూపాయలు యివ్వమన్నారు.

బర్మా ప్రజల స్వాతంత్ర్య పోరాటానికి

ఆగస్టు21 వ తేదీన బర్మా అధ్యక్షుడు దేశమంతా మార్షల్లా (మిలటరీ శాసనం) అమలు పరుస్తూ ప్రకటన చేశాడు. బర్మాకి స్వతంత్ర మిచ్చింవని ప్రకటన జరిగిన ఎనిమిది నెలలకే ఈ మార్షల్లా ప్రకటన రావటంలో అర్థమేమిటి?

బియ్యం ఎగుమతిచేసే దేశాల్లో బర్మాదే ప్రథమస్థానం. పెట్రోలు, నూనె, కలప మొదలగు ముడిపదార్థాలు కొల్లలుగాగల దేశమది. ప్రకృతి సంపదనంతా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దోపిడీ సాగించారు. మనదేశంలోలాగే అక్కడి ప్రజలు వలస విధానానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. మన జాతీయోద్యమం, రష్యా సోషలిస్టు పరిపాలన, చైనా ధైర్యసాహసాలు, బర్మావారికి ఉత్సాహాన్నిచ్చాయి. వారూ తమస్వాతంత్ర్యంకోసం పోరాటాన్ని తీవ్రతరం చేశారు.

యుద్ధకాలంలో (1938-44) ఆఖరి క్షణం దాక సహజసంపదలను తమ ముడిపదార్థాలుగా దోచుకున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బర్మాను ఫాసిస్టు మూకలకు అప్పగించి కాలు కొద్దీ దౌడుతీసారు. బర్మీయుల కమ్యూనిస్టు పార్టీ ఏంటీ ఫాసిస్టులీగు సంస్థలద్వారా విముక్తసైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గెరిల్లా పోరాటాన్ని జపాన్ ఫాసిస్టులకు వ్యతిరేకంగా నడిపారు. బ్రిటిష్ సైన్యాలు రంగూన్ చేరేసరికే బర్మాప్రజా సైన్యాలు రంగూన్ నివిముక్తం చేశాయి. యుద్ధం పూర్తిఅవటంతో తిరిగి తమ దోపిడీకి తయారయారు బ్రిటిష్ సామ్రాజ్య వాదులు.

కాని 1946 సం॥ జులై నుంచి బర్మా పరిస్థితులు మారాయి. పట్టణాల్లో కార్మిక సమ్మెలు, పల్లెపట్టులో రైతాంగం పన్నుల నిరాకరణోద్యమం, మధ్యతరగతి ప్రజానీకంయొక్క అసంతృప్తులతో, సెప్టెంబరు 46 చివరికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పూర్వంమాదిరి దోపిడీ చేయలేమని గ్రహించారు. బ్రిటిష్ పరిపాలన స్థంభించిపోయింది. నిర్మాణయుతమైన ఒకచివరి దెబ్బతో బ్రిటిష్ సామ్రాజ్యవాదం పోయే పరిస్థితి వచ్చింది.

'ఆంగ్లో-బర్మా' ఒడంబడిక

ఈ పరిస్థితులతో 'స్వాతంత్ర్యం' పేరిట బర్మాలో తమ దోపిడిని సాగించుకోటానికి సామ్రాజ్యవాదులు పన్నుగడ పన్నారు. ఇండియాలోలాగే అక్కడా ధనిక, పెట్టుబడిదారీ, భూస్వామికులతో కలిసి రోజురోజుకీ వృద్ధిఅవుతున్న ప్రజాపోరాటవెల్లువలను అరికట్టేందుకు ప్రణాళిక తయారుచేశారు. ప్రజావెల్లువలనుచూసి భయపడ్తున్న బూర్జువా నాయకులకు, పెట్టుబడిదారులకు తమ దోపిడీలో చిన్నవాటా ఇచ్చి వారిచేతనే - ఇండియాలోలాగే - బర్మా ప్రజలను అణచాలని బర్మా 'స్వతంత్ర' ప్రణాళికను అమలుపర్చారు. బర్మా బూర్జువా నాయకులు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పతనంతో ప్రజలు ఎక్కడ తమపెత్తనాన్నికూడా నీళ్ళకలుపుతారోనని సామ్రాజ్యవాదులకు 'జోహుకుం' దార్లయారు. ఇదే బర్మాకొచ్చిన - ఇచ్చిన - స్వాతంత్రం.

1. పరిశ్రమలను జాతీయంచేసేటట్టయితే బ్రిటిష్ పరిశ్రమలకు నష్టపరిహారం ఇవ్వాలని స్వతంత్రప్రణాళికలో ఒక ముఖ్యవిషయం. ప్రస్తుతం బర్మాలో ఉన్న పరిశ్రమలన్నీ బ్రిటిష్‌వారికి చెందినవే కనక పరిశ్రమలను జాతీయంచేయుటమనేది ఆర్థికంగా తాము ఆధారపడ్డ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతులలోపెట్టారు. అంటే నిజానికి జాతీయం చేయుటమనే ప్రసక్తేలేదు.

2. ఇంకో ముఖ్యవిషయం: రేవుపట్టణాలు, కీలకనగరాలు బ్రిటిష్ సైనికస్థావరాలు అంగీకరిస్తూ, మొత్తం బర్మాసైన్యం అంతటిమీద బర్మా రక్షణపేరిట బ్రిటిష్ 'సలహా' తీసుకోవడం. దీని ప్రకారం బర్మా సైనికవిషయాలన్నీ సాంతం బ్రిటిషు వారిచేతుల్లోపెట్టటం.

ఇలా ఆర్థికంగా, సైనికంగా బ్రిటిషు పెత్తనం పూర్వం మాదిరిగానే బర్మాలో ఉంటుంది. ఇలా ఆంగ్లో-బర్మా స్వాతంత్ర్య ఒడంబడికతో బ్రిటిషు సామ్రాజ్యవాదులతో బర్మా బూర్జువానాయకులు చేతులు కలిపి ప్రజాపక్షాన్ని వదిలి బ్రిటిష్ వలసదేశ విధానానికి ధర్మకర్తలుగా తయారయారు.

ఇది జరిగి ఎనిమిదినెలలు ఇంకా గడవలేదు ఈ బూటక స్వాతంత్ర్య ఒడంబడికకు ఆంగ్ సాన్ ఒప్పుకోడేమోననే అనుమానంతో సామ్రాజ్యవాదులు అతనిని తమ మార్గనుంచి తొలగించారు. ఆంగ్ సాన్ మరణం తర్వాత తమ కావలిసుక్క థాకిన్ నూని బర్మా ప్రధానిగా చేశారు. ఇంతచేసినా ఎనిమిదినెలల్లో బర్మాలో ఈ క్లిష్టపరిస్థితులు ఎలా వచ్చాయి?

నిర్బంధ విధానం

బూర్జువా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా 1946 నుంచి ఏకష్టాలు పోగొట్టుకునేందుకు ప్రజలు పోరాటం ప్రారంభించారో ఆ కష్టాలు అలాగే ఉండటం కాక ఎక్కువయాయి. బర్మా విముక్త సైన్యాలలో ముందుండి యుద్ధకాలంలో పోరాడిన బర్మా కమ్యూనిస్టుపార్టీ 'ఆంగ్లో - బర్మా' ఒడంబడిక యొక్క బూటకత్వాన్ని బట్టబయలుచేసింది. 'ఆంగ్లో-బర్మా' ఒడంబడిక జనవరి 4, 48 న జరిగితే రెండు నెలలుకూడా కాకమునుపే మార్చిలో రంగూన్‌లో ఎన్నడూలేనంత బ్రహ్మాండమైన సమ్మెలు జరిగాయి. అప్పటినుంచి వరసగా ప్రజాపోరాటాలు వృద్ధిఅయాయి. ప్రజాకోరికలు తీర్చలేకపోగా ప్రభుత్వం తీవ్రనిర్బంధ విధానం ప్రవేశపెట్టింది. కార్మిక కర్షకపార్టీ అయిన కమ్యూనిస్టుపార్టీ, కార్మికసంస్థలను నిషేధిస్తూ నిర్బంధాలను ఎక్కువచేసింది. మార్చి 28 న కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయాన్ని సీలుచేసింది. విద్యార్థి యువజన మహిళాసంస్థల కార్యాలయాలపై దాడిచేసి ధ్వంసంచేసింది ఆరోజునే కార్మికులపైచేసిన దాడిలో నూరుమందికి గాయాలుతగిలాయి, ఇద్దరు మరణించారు. దేశమందంతటా రైతు ఉద్యమాన్ని అణిచేందుకు మిలటరీచర్యలు ప్రారంభమయాయి. (ఏప్రియల్ 8) పైపెచ్చు పత్రికలనిండా కమ్యూనిస్టుల హింసాకాండ అంటూ గోల బయలుదేరదీశారు.

ఇండియాప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుందా

మార్చిరోజులనాటికి అసలు విప్లవమనేది దేశంలో ఎక్కడాలేదు. అయినా బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్య వాదులకు దోసిలొగ్గి, స్వామిభక్తుడు 'నూ' కమ్యూనిస్టు భూతాన్ని చూపి ప్రజలను అణచటానికి బయలుదేరాడు. ఎంతనిర్బంధవిధానం ఉపయోగించినా ప్రజానాయకు లెవరూ చిక్కలేదు. ప్రజలు సైర్యాన్ని కోల్పోలేదు. కార్మికశక్తి అణిగిపోలేదు. తాన్‌ధూన్, కోటాటిన్ (ఘోషాల్), థాఖిన్ తిన్‌ల నాయకత్వాన బర్మాప్రజలు స్వతంత్ర పోరాటం ప్రారంభించారు.

48 జూన్ ఆఖరికి నూ ప్రభుత్వం ప్రజోద్యమాలని అణచాలనిచేసినచర్యలువిఫలమయాయి కమ్యూనిస్టు నాయకత్వంవహించిన కార్మికకర్షకులే కాకుండాఇతరప్రజలందరూపోరాటంలో పాల్గొంటున్నారు. జూన్ 27 ఏ.పి.ఐ. వార్త ప్రకారం అనుకొనదగినంతగా బర్మాసైన్యాలు కమ్యూనిస్టు గెరిల్లాలతో చేరిపోయాయి.

నూ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చిన ఏంటీఫాసిస్టులీగ్ అనుబంధ సంస్థ అయిన పీపుల్సు వాలంటీర్‌లీగ్ (పి. వి. వో. సాయుధ మైంది) నూ ప్రభుత్వ అంతర్యుద్ధ చర్యలను బలపరచక, కమ్యూనిస్టులతో వెంటనే ఒడంబడిక రావాలని, ఏంటీఫాసిస్టులీగ్ పూర్వం ఇచ్చిన అతివాద ఆర్థిక ప్రణాళికలను అమలు జరపాలని ఆందోళన ప్రారంభించింది.

రంగు ఫిరాయింపు

తిరిగి నూ పి. వి. వోకి నాయకత్వం వహించాలని అతివాద పదజాలంతో ఊకదంపు ఉపన్యాసం ప్రారంభించాడు. చివరకు అతివాదుల విక్రుత - విప్లవందాక వెళ్ళాడు నూ. స్టాలిన్, మావోసెటుంగ్‌లను ప్రశంసించటం మొదలెట్టాడు. కాని దానితోపాటే బర్మా కమ్యూనిస్టులను మాత్రం హతంచేయాలని ప్రచారం చేశాడు. ప్రధాని నూ ప్రచార ధోరణిచూస్తే బర్మా ప్రజలు ఎంత అతివాదంగా ఉన్నారో, ప్రజావిరోధులు - సామ్రాజ్యవాదులు ముందర జాతీయ వాదులుగానూ, అక్కడితను పప్పులుడకక సామ్యవాదులుగానూ ఎలా రంగు మారుస్తున్నారో తెలుస్తుంది. కాని రంగుఫిరాయింపు ఏమీ పనిచేయలేదు.

పి. వి. వో. లు, నూ యొక్క నిజతత్వాన్ని తెలుసుకున్నారు. లాభంలేక నూ ప్రభుత్వం పి. వి. వోల మీద కూడ విరుచుకుపడింది. జూన్ 28 న వారి కార్యాలయాలుకూడ సీలు చేయబడినాయి. అనేకమంది అరెస్టు చేయబడ్డారు. 'కమ్యూనిస్టుల విప్లవంతో సహకరిస్తున్నారని' వారిమీద నింద మోపారు.

వెంటనే పి. వి. వో. లు తిరుగుబాటి ప్రారంభించారు. వారూ కమ్యూనిస్టులలాగే 'అండర్ గ్రౌండు'కు వెళ్లారు. దేశంలో ఉద్యమాన్ని నిర్మించటం ప్రారంభించారు. పి. వి. వో లకు ఆంగ్ సాన్ సతి కూడా నాయకత్వం వహిస్తోంది.

ఈ పి. వి. వో. కమ్యూనిస్టు కార్యక్రమమే ప్రభుత్వదృష్టిలో బర్మా సంక్షోభానికి కారణమయింది. మార్షల్లా దేశమందంతటా ప్రవేశపెట్టబడింది. సైనిక పెత్తనం తెల్లదొరల చేతికివ్వబడింది.

ఈనాడు ప్రభుత్వ వర్గాలు అంగీకరించినట్లునూ ప్రభుత్వ అధికారం పట్టణాల్లోమాత్రమే ఉంది'

జంగ్‌కైషేక్ త్రోవలో ...

ప్రజలలో ప్రభుత్వమంటే విశ్వాసం లేకపోవడంతో, ప్రభుత్వం తన అధికార ప్రాబల్యానికి పచ్చి ఫాసిస్టు పోకడలు పోతోంది. ప్రధాని నూ అపర జంగ్-కై-షేక్‌లా ప్రవర్తిస్తున్నాడు. చివరిఘట్టంలో బ్రిటిష్ అధికారిని సర్వసైన్యాధ్యక్షుడుగా నియమించారు. విమానాలకుఇండియాని, సైన్యాలకోసం బ్రిటన్‌ని పదేపదే కోరుతున్నారు. చైనాలో జంగ్‌కైషేక్‌లా, గ్రీసులో సాల్‌ద్రీస్‌లా, ప్రధాని నూ బయటినుంచి సామ్రాజ్యవాదుల సహాయంకోసం ఎదురుచూస్తున్నాడు. నానాటికి సాయుధగెరిల్లాలకు ప్రజలుఅండగా చేరటంతో ఈ పరాయి సహాయంకోసం అర్రులుసాచటం తప్పకుండాఎక్కువవుతుంది. బర్మా ప్రజలలో వచ్చేసిన స్వాతంత్ర్యంఎడ అసంతుష్టి రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇది హెచ్చినకొలదీ నూ ప్రభుత్వం విదేశాల మీద ఇంకా ఎక్కువగా ఆధారపడుతుంది. దీనిఅర్థం లండన్ న్యూయార్కులకుమాత్రమే నూ ప్రార్థనాగీతం ఆలపిస్తున్నాడనుకోవటం పొరపాటు. అప్పుడే సన్నసన్నగా పుకార్లు ప్రారంభమయాయి - 'ఇండియా సాయుధ విమానాలను నూ కోరాడని'. ఇండియా ప్రజలు ప్రశ్నించాలిప్పుడు? "మన బిడ్డలు నూ నియంతృత్వాన్ని రక్షించేందుకు బర్మా ఎందుకుపోవాలి?" కాని ఈ ప్రశ్నకు 'కాపిటల్' అన్న సామ్రాజ్యవాదుల పత్రిక సమాధానం వ్రాసింది. ఎందుకంటే: "దక్షిణదేశంలోని చెట్టియార్లు నూనె, కలప, బియ్యం వ్యాపారాలలో మొత్తం 56250 లక్షల రూపాయిలు పెట్టుబడిపెట్టారు బర్మాలో. ఈ ధనం మొత్తం ఏదేశ పెట్టుబడులతో సమానం."

సిగ్గుతో తలవంచుకునేలా ఈ చెట్టియార్లు బర్మా ప్రజలను పీడించి పిండిన ఈధనాన్ని రక్షించేందుకు సైన్యాన్ని పంపాలా? మన దేశ పేర్మప్రతిష్టలను ఇంకా మంటకలపాలా? క్రితంనెలలో పండిట్ నెహ్రూ అలగప్ప చెట్టియార్ ఛత్రచ్ఛాయలలో విందారగించటం చూస్తేనూ, కాంగ్రెసు నాయకులకు దక్షిణదేశ కోటీశ్వరులు చెట్టియార్లకుఉన్న అవినాభావ సంబంధాన్ని చూస్తేను సైన్యాన్ని పంపి బర్మా ప్రజలను అణచుటలో నూ నియంతృత్వానికి సాయపడటంలాంటి నీచపుపని జరగదని ప్రమత్తులై ఉండేందుకు వీలులేదు.

అతిరహస్యం ఇందులో ఏమీ లేదు. బర్మాలో నూ ప్రభుత్వం, లండన్‌లో అట్లీ ప్రభుత్వం రెండూ ఎలా అయినా ఇండియన్ ప్రభుత్వాన్ని రంగంలో దింపాలని, దిగాలని ఎదురుచూస్తున్నాయి.

అయితే ఇంత సిగ్గుమాలినపని బర్మాప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని వెన్నుపోటుపొడవటం

(మిగతా 6 వ పేజీలో)

అటు - ఇటు

సరిహద్దు పోలీసుల దౌర్జన్యాలు

28-8-48 వ పెనుగంచి ప్రోలునుండి శివాపురంకు 20 మంది రిజర్వుపోలీసులు సామానుతో బండ్లమీద వెళుతూ త్రోవలోనున్న అనిగండ్లపాడులో బండ్లు బురదలో కూరుకుపోతే వాటిని బయటకు లాగటానికి రాలేదని అదనంగా ఎడ్లను తీసికొనివచ్చి కట్టలేదని ఎడ్లు లేని వారిని సైతం 15 మందిని వరుసబెట్టి విపరీతంగా కొట్టారు

దొడ్డదేవరపాడు గ్రామములో 50 మందితో మన రిజర్వు కాంపు వుంది దీనికి 2 ఫర్లాంగుల దూరంలో నైజాం గ్రామమయిన గోపవరం పైకి రజాకార్లువచ్చి ప్రజలపై దౌర్జన్యాలుచేసి లూటీలు చేస్తోంటే వినోదంగాచూస్తు కూర్చొన్నారు. పత్రికల్లో మాత్రం కలెక్టరు నిజాం గూండాలనుండి రక్షించడానికి సరిహద్దులోనున్న నైజాం గ్రామాలలోకి సైతం పోవాల్సిందేనని ప్రకటించాడు కాని ఆచరణలోమాత్రం రజాకార్లనుండి రక్షణ లేకపోగా తామే రజాకార్లుగా తయారై ప్రజలను హింసించడం ప్రారంభించారు.

ఉదాహరణ మద్దినేనిరామకృష్ణయ్య అనే భూస్వామికి తెలంగాణాలో 1500 ఎకరాలు వున్నది. దానిని ప్రజలు ఆక్రమించుకొన్నారనే ద్వేషంతో పోరాటంలో దెబ్బలుతిని మందుకొరకు కంచికచర్లవచ్చిన వెంకటేశ్వరరావు మొదలుగాగల తెలంగాణా యోధులను అరెస్టుచేయించాడు ఆగస్టు 31 వ తేదీన ఈ దెబ్బతగిలిన వెంకటేశ్వరరావుగారి అన్న చూడడానికి కంచికచర్లవస్తే ఆయననుకూడ అరెస్టు చేయించాడు. నిప్పుతొక్కిన కోతిలాగా విజృంభించాడు ఈలాంటి భూస్వాములే 'మన ప్రజా' ప్రభుత్వ దృష్టిలో 'మంచి దేశభక్తులు' ఈయనకు కృష్ణాజిల్లా కలెక్టరు అపుడే సర్టిఫికేటుకూడ యిచ్చాడట 'సరైన ప్రజాసేవకుడని'. ఇలాంటి నీచులను ప్రజలంతా అసహ్యించుకొంటున్నారు

విద్యార్థి ఫెడరేషన్ సభ్యులపై విద్యార్థికాంగ్రెసువారి రౌడీ చర్యలు

ఆగస్టు 15, న జి, కుటుంబరావు మొదలగు విద్యార్థులు హైస్కూలులో కరపత్రములు పంచుచుండగా విద్యార్థి కాంగ్రెసువారు అటకాయించిరి కరపత్రములను చించి, ఊసి, నానా దుర్భాషలాడారు. 17 వ తేది ఉదయం 10 గంటలకు బి టి కాలేజీవద్ద కుటుంబరావును ఒంటరిగా పట్టుకుకొట్టారు. ఆదేరోజు సాయంత్రం 6 గంటలకు తిరిగి కొట్టుటకు ప్రయత్నించి విఫలులయారు తిరిగి 18 వ తేది ఉదయం రౌడీలను తీసుకవచ్చి బూతులు తిడుతూ కొడుతుంటే దారిపోయే వారు వచ్చి సర్దారు. విద్యార్థి కాంగ్రెసు 42 ఆగస్టు వారసత్వమిదేనేమో అని ప్రజలు విస్తుపోతున్నారు

హెడ్ మాష్టర్ తొలగింపు

ఉండి హైస్కూలు హెడ్ మాష్టరును పదవినుండి తొలగించాలని ఎంతో కాలంగా విద్యార్థులు, పురజనులు ఆందోళన చేస్తూ వచ్చారు నేటికి డి పి ఐ హెడ్ మాష్టరు యొక్క కాలేజీ సర్టిఫికెటును రద్దుచేస్తూ ఆయన్ను హెడ్ మాష్టరు పదవినుంచి తొలగించారు ఇలా పశ్చిమగోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ చేసిన ఆందోళన జయప్రదమైంది

ఆత్మకూరు విద్యార్థుల విజయం

నెల్లూరుజిల్లా ఆత్మకూరు హైస్కూల్ లో నిష్కారణంగా V ఫారంలో ఇద్దరను VI ఫారంలో ముగ్గురిని మొత్తం 5 మందిని 18 8-48 తేదీ ఎలాంటినేరములు లేకుండా కొద్దిరోజులు సస్పెండ్ చేసినారు తర్వాత స్కూలుకు సెలవు నాల్గురోజులు యున్నది ఫెడరేషన్ నాయకత్వాన 23-8-48 సోమవారము స్కూలు తెరచుటతోనే స్కూలుకు అందరు విద్యార్థులు వెళ్ళారు కాని మరల ఆ 5 మందివిద్యార్థులను హెడ్మాష్టరు బైటకు పొమ్మని చెప్పినాడు. వెంటనే V VI ఫారములలోని విద్యార్థులందరూ బైటకువచ్చి అకారణముగా ఐదు మంది విద్యార్థులను సస్పెండుచేసినారు వాళ్ళను చేర్చుకొనంత వరకు మేము స్కూలుకురామని విద్యార్థులందరూ యిళ్ళకువచ్చారు హెడ్ మాష్టరు విధిలేక విద్యార్థుల ఐక్యతను విచ్ఛిన్నపర్చుటకు ప్రయత్నించి విఫలుడై వెంటనే మధ్యాహ్నమునుండి 5 గురు విద్యార్థులను చేర్చుకొన్నారు.

(5వ పేజీ తరువాయి)

చూస్తూ ఊరుకోవటమేనా? మన ప్రజలు ఏనాటికీ దీనిని సహించరు

ఆసియాదేశాలన్నిటిలో ప్రజలు ముందుకు పోతున్నారు. చైనాలో, మలయాలో, వీట్నామ్‌లో, ఇండోనేషియాలో సామ్రాజ్యవాదుల వలస విధానంమీద చివరిదెబ్బ తీస్తున్నారు. బానిస సంకెళ్ళను బగాబగలుచేస్తున్నారు. నేడు బర్మాలోకూడా జరుగుతోంది.

ఎల్లప్పటికీ తలవంచుకునేలా, ఇండియా, తన కర్తవ్యాన్ని వొదిలి, సామ్రాజ్యవాదుల నమ్మినబంటులా ప్రవర్తిస్తుందా? స్వాతంత్ర్యకాముకుల వెన్నుపోటు పొడుస్తుందా?

ఇది సంభవించకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది కాంగ్రెసునాయకులు, ప్రభుత్వం, బర్మా మలయాలలో జోక్యం కలుగజేసుకోకుండాచేసి సిగ్గుమాలిన ఈ ద్రోహం జరగకుండా చూడాలి.

(22 వపేజీ తరువాయి)

కర్తలను విద్యాలయాలనుండి పంపించివేస్తామనే బెదరింపులు, విద్యార్థి కార్యకర్తలను కొట్టుట, వుపాధ్యాయులను, విద్యార్థులను కళాశాలనుండి తొలగిస్తామనే బెదరింపులు - ఇవన్నీ తమ హక్కులను సాధించేముందు ఎంత కఠినతరమైన పోరాటాలు నడపవలసిందీ అర్థంచేసుకుంటానికి విద్యార్థులకు సూచనప్రాయంగా తోడ్పడతాయి. కాని విద్యార్థులు తమ వుద్యమ ఐక్యనిర్మాణాలతోను, తమ పోరాటశక్తితోను, తమవలెనే న్యాయమైన కోర్కెలకొరకు ఆందోళనచేస్తున్న వుపాధ్యాయుల సహకారంతోను, విజయం పొందగలరు. విద్యార్థులీబాటన ముందుకు సాగిపోతుంటే దినదినం ఆర్థికమాంద్యంచేత అదనపు బాధలకు లోనౌతున్న విద్యార్థుల తలిదండ్రులు మధ్యతరగతి ప్రజలు యీ విద్యార్థిపోరాటాలను బలపరుస్తారు.

జులై 23 న బొంబాయి పట్టణాన్నంతటిని ప్రతిధ్వనింపజేసిన యీ నినాదాలు దేశమంతటా మార్మోగాలి

"ప్రభుత్వవిద్యావ్యతిరేకపంథానునిరసించండి"

"జీతాల పెంపుదల నరికట్టాలి"

"జీతాలు తగ్గించాలి"

"ప్రజాస్వామికవిధానాన్ని ఏర్పరచి ప్రజలందరికి విద్యగరపాలి"

★ పొరుగుప్రజలతో అనవసరపు కీచులాటలు ★

రాష్ట్రసాధనకు మార్గంకాదు

ఎంతో వత్తిడిమీద యెట్టకేలకు రాజ్యాంగ నిర్ణయాక సభ అధ్యక్షులు డాక్టరు రాజేంద్ర ప్రసాదు భాషాప్రయుక్తరాష్ట్ర విచారణ సంఘాన్ని నియమించాడు యీ విచారణ సంఘం పని ప్రారంభించింది. ఒక ప్రశ్నావళినికూడ జారీచేసింది. యీ విచారణ సంఘానికి ఒప్పచెప్పిన బాధ్యతనుచూచిన, లేక యీ ప్రశ్నావళిని పరిశీలించినా, యీ విచారణ సంఘం నియామకవుద్దేశ్యం స్పష్టంగా బోధపడుతుంది. బ్రిటీషువాళ్ళ పరిపాలనలో ప్రజల కళ్ళనీళ్ళు తుడిచి కాలయాపన చేయటానికి విచారణ కమీషన్లు వేసినట్లుగానే కాంగ్రెసు ప్రభుత్వంకూడ చేస్తోంది. అసలు యీవిచారణ సంఘంనియమించింది భాషాప్రయుక్త రాష్ట్రాలను విభజించటానికి మార్గాలు అన్వేషించటానికికాదు. అసలు విభజించుట మవసరమో లేదో తెలుసుకోటానికట! యీ విచారణ కమిటీ వేసిన ప్రశ్నావళినిచూస్తే కోర్టుల తతంగం జ్ఞాపక మొస్తోంది. తనకు కావలసిన సమాధానాలు రాబట్టుకోడానికి వకీలు సాక్షిని లీడింగు ప్రశ్నలు అడిగినట్టుగానే, ఆంధ్రరాష్ట్రాన్ని యెగవేయటానికి వీలుగా వుండే ప్రశ్నలు వేయబడ్డాయి. చెన్నపట్టణము అటు ఇటు చెందకుండ ప్రత్యేకించి వుండటం అవసరమనుకుంటారా అని ఆంధ్రుల నడగటం. ఆంధ్ర కేరళ రాష్ట్రాలను వేరుచేస్తే మీరాష్ట్రం స్వయంపోషణగ వుండగలుగుతుందా అని తమిళుల నడగటం. దీనిద్వారా కాంగ్రెసు నాయకత్వం కోరేదేమిటి? అరవ ఆంధ్ర తగాదాలు, ఆంధ్ర కర్నాటక తగాదాలు మొదలైనవి పెట్టి మీలో ఐకమత్యము లేదుగనుక మేము చేయునది యేమియులేదు అని స్వష్టీవాక్యంచెప్పటం. పండిట్ నెహ్రూ కాశ్మీరు, హైదరాబాదు, కాందిశీకులు, యింకేమో పెద్దసమస్యలు వుండగ యీ భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణంలాంటి చిన్న సమస్యలు పరిష్కరించటానికి అవకాశంలేదని చెపుతున్నాడు. మొన్న మదరాసులో చెప్పి పోయినదికూడ అదే. ఆంధ్రపత్రిక లాంటి మితవాదపత్రికకూడ యీ విచారణసంఘం వేయబడిన వుద్దేశ్యాన్ని శంకించుతూఉండంటే ఈ విచారణసంఘపు గుట్టు బట్టబయలవుతుంది.

"అసలు భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణమును వాయిదా వేయుటకే విచారణసంఘ నియామకము జరిగినదని కొందరు అభిప్రాయపడుచుండిరి. పూర్వమ్ము బ్రిటిషువారి పాలనలో వుండగా సమస్యల పరిష్కారమును వాయిదా వేయుటకు ప్రజల దృష్టిని అసలు సమస్యలనుండి మరల్చుటకు యిట్టి విచారణ సంఘములను నియమించుట జరుగుచుండెను, అదృష్టవశమున బ్రిటిషుపాలనము అంతమైనదిగాని దురదృష్టవశాత్తు వారి పరిపాలనా పద్ధతులు, కొంతవరకు విధానములు, అంతము కాలేదు. అందువల్లనే కావచ్చును, యీవిచారణసంఘం విషయమున యిట్టి అపోహలు యేర్పడియుండవచ్చును."

28-7-48 (ఆంధ్ర పత్రిక వారపత్రిక సం॥)

కేంద్ర, రాష్ట్ర నాయకత్వం కోరిక నెరవేరట్లు కనిపిస్తోంది. అప్పుడే కిచకిచలు ప్రారంభమైనాయి. యితరభాషలు మాట్లాడేవారు మెజారిటీగావున్న ప్రాంతాలలోకూడ తమ రాష్ట్రాలలో చేర్చమని గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారు. ప్రధాని రెడ్డియారు ఆంధ్రరాష్ట్రము విడపోస్తే స్వయంపోషకంగా వుండలేదని ప్రకటించాడు. యిప్పటి చెన్నరాష్ట్ర ఆదాయము 48 కోట్లలో 32 కోట్లు పరిపాలన ఖర్చులకే అయిపోతుందని తన మంత్రివర్గముయొక్క ప్రతిభను చాటుకున్నాడు. తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజు నాడార్, భాషాప్రయుక్తరాష్ట్ర విభజనను 10 సం॥లవరకువాయిదా వేయమని సలవు యిచ్చాడు. తమిళ కాంగ్రెసు నాయకులు చిత్తూరుజిల్లా, నెల్లూరుజిల్లాలో కొంతభాగం తమ రాష్ట్రంలో కలవాలని వాదిస్తున్నారు. ఆంధ్ర కాంగ్రెసునాయకులు వీరికేమి తీసిపోలేదు. ఆగష్టు 5న జరిగిన ఆంధ్రరాష్ట్ర కార్యవర్గం "చెన్నపురి చరిత్ర దృష్ట్యా నేమి, అక్కడ జరుగుతున్న వాణిజ్య దృష్ట్యా నేమి, పరిశ్రమలదృష్ట్యా నేమి, కార్మికుల సంఖ్యాబలం దృష్ట్యా నేమి ఆంధ్రులకే చెందగలదు" అని తీర్మానించింది. మరి కాకపోతే తమిళులకు మాత్రం యెందుకు కానియ్యాలనే ఉద్దేశ్యంతో, కనీసం మద్రాసును ప్రత్యేక రాష్ట్రంగానైన వుంచవలెనని కోరింది. ఆంధ్ర మహాసభ (యిండియన్ యూనియన్) ఇంకొంత అడుగు ముందు కేసింది. బళ్ళారిజిల్లాలోని

ఆంధ్రులందరూ ఐక్య కంఠంతో ఆంధ్రరాష్ట్రాన్ని కోరితే సిద్ధించుతుంది

ఆంధ్రతాలూకాలైన రాయదుర్గం, ఆదోని, ఆలూరు తాలూకాలనేకాక, బళ్ళారి సిరుగుప్పహోస్పేట్ మొదలయిన కర్ణాటకులు మెజారిటీగాయున్న యితర తాలూకాలను కూడ కోరింది.

అలాగే తమిళులు మెజారిటీగావున్న కొన్నిభాగాలనుకూడ కోరింది. యిక కర్ణాటక కాంగ్రెసునాయకులు బళ్ళారి జిల్లా అంతను అనంతపురంజిల్లాలోని ఆంధ్రతాలూకాలనుకూడ కొన్నింటిని కర్ణాటకరాష్ట్రములో చేర్చాలని కోరారు. పోనీ ఆంధ్రరాష్ట్రము విషయంలో, ఆంధ్రులలోనైన ఐకమత్యం వుందా అంటే అదియు కనపడదు. "నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన రాయల

(మిగతా 18 వ పేజీలో)

'చేసిన వాగ్దానం చెల్లించమని కోరినందుకు....'

ఆగస్టు 4! ఢిల్లీ కాందిశీక విద్యార్థుల చరిత్రలో మరపురాని రోజు అది! కాందిశీక వసతిశాఖా మంత్రి మోహన్‌లాల్ శాక్జనా ఇంటిముందు 'చేసిన వాగ్దానం చెల్లించ'మని కోరినందుకు, ఇళ్ళవసతి చూపించమని అడిగినందుకు - 2000మంది క్యాంపు కాలేజీ విద్యార్థుల ప్రదర్శనంపై లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగం జరిగినరోజు అది!

కాందిశీక విద్యార్థుల అగచాట్లు!

విభజిత భారతదేశానికి 'స్వతంత్రం'వచ్చిన మర్నాడు ఢిల్లీ పురవీధులలో వేలకొలది కాందిశీక విద్యార్థులు ప్రత్యక్షమయ్యారు. వారికి నిలవనీడ ఆర్థిక ఆసరా, ఎంతో అవసరం.

కాంగ్రెసు ప్రభుత్వ వాగ్దానాల విలువ కాలహరణం మాత్రమేనని వారు గ్రహించిన తర్వాత తమ హక్కులకొరకై పోరాటం ప్రారంభించారు.

స్థానిక అధికారులు 47 మంది విద్యార్థులను అరెస్టుచేశారు. దీనికి జవాబుగా, తమ హక్కులను తీర్చమని బ్రహ్మాండమైన ఊరేగింపు లేవదీశారు. ఈ సంఘటిత విద్యార్థిశక్తి ముందు తప్పనిసరై తాత్కాలికంగా తలొగ్గిన అధికారులు జూలై 17 నాటికి విద్యార్థుల కోరికలు తీరుస్తామని హామీనిచ్చారు.

క్యాంపు కాలేజీ జూలై 15 నాడు తిరిగి తెరవబడింది. కాని అధికారుల హామీ ఆచరణలోకొచ్చే సూచనలు మచ్చుకైనా కనపడలేదు. ఇందుకు అసమ్మతిగా మోటాసింగ్ అనే విద్యార్థినాయకుడు మోహన్‌లాల్ శాక్జనా భవనం దగ్గర ఉపవాసదీక్ష ప్రారంభించాడు.

విద్యార్థుల యాక్షన్‌కమిటీలో అధిక సంఖ్యాకులు సోషలిస్టులు. వీరు ఏరకమైన పోరాటంకూడా లేకుండా నీరసింపజేయటానికి పడరానిపాట్లు పడ్డారు. కాని జనరల్‌బాడీ ఒత్తిడికి తట్టుకోలేక ఆగస్టు 4న మోహన్‌లాల్ శాక్జనా భవనానికి ఊరేగింపు తీసుకు వెళ్ళటానికి నిర్ణయించారు.

"మాకు నిలవనీడ చూపండి!" "ఖాళీ భవనాలు ఆక్రమించండి" అంటూ నినాదాలిస్తూ 2 వేలమంది విద్యార్థుల ఊరేగింపు సాగింది. రాజధానీనగరంలో ఇలాంటి ఊరేగింపు జరగటం చాలాకాలం తర్వాత ఇదే మొదటిసారి.

ఊరేగింపు 'హిందూస్థాన్ టైమ్సు' (ఢిల్లీ పత్రిక) కార్యాలయం ముందుకు వచ్చింది. 'విద్రోహపత్రిక నశించాలి!' 'హిందూస్థాన్ టైమ్సు మూసివేయండి!' అంటూ విద్యార్థుల నినాదాలు ఆకాశాన్నంటాయి. అధికారులు విద్యార్థులను 'ఆహ్వానించే'దుకు అదివరకే సిద్ధంగా ఉన్నారు. మంత్రిగారి భవనానికి కొద్దిగజాల దూరంలోనే ఆగిపోవలసిందిగా వారినిఆజ్ఞాపించారు పోలీసులు. విద్యార్థులవిప్లవ శక్తికి ఆజ్ఞాపన లోక అడ్డంకా? వారు ధిక్కరించి పురోగమించారు.

పరణ జరగకుండా విచ్ఛిన్నం చేయగల్గారు. ఢిల్లీ విద్యార్థులకూ, కాందిశీక విద్యార్థులకూ మధ్య రాష్ట్ర దురభిమానాన్ని రెచ్చగొట్టారు. రోజూ 10 మంది సత్యాగ్రహం చేయాలని సూచించారు.

ఈ సత్యాగ్రహంసైతం 9వ తేదీన విరమించబడింది. ఇప్పటికీ పోలీసుకస్టడీలో ఉన్న 75 మందినిగాని (ఇందులో యాక్షన్‌కమిటీ సభ్యులుకూడా ఉన్నారు.) జనరలుబాడీ నుంచిగాని అనుమతిలేకుండానే వీరీపనిజేశారు. ఈ విద్రోహాన్ని విద్యార్థులు ఆలిండియా రేడియోద్వారానే మొదటిసారివిని విస్తుపోయారు.

ఢిల్లీ విద్యార్థులపై లాఠీఛార్జీ, బాష్పవాయు ప్రయోగం

వెంటనే దారుణమైన లాఠీఛార్జీ బాష్పవాయు ప్రయోగం జరిగింది. 500 మంది విద్యార్థులు ఈ దారుణానికి గురయ్యారు 12 మందికి పైగా తీవ్రగాయాలు తగిలాయి. 35 మందివరకూ అరెస్టు చేయబడ్డారు.

విద్యార్థుల ముందంజ!
సోషలిస్టునాయకుల వెనకంజ!

ఆ మర్నాడు క్యాంపు కాలేజీ విద్యార్థులు జయప్రదమైన సమ్మె చేశారు. ప్రభుత్వ నిర్బంధానికి జవాబిచ్చారు. తమ పోరాటాన్ని ఇంకా ఊరేగింపులు, సభలూ, సమావేశాల ద్వారా కొనసాగించాలని వారాశించారు.

కాని సోషలిస్టు విద్యార్థినాయకులు ఎట్లాగైతేనేం ఎటువంటి విద్యార్థిజన కార్య

సాక్జెనా ఇంటిముందునుంచీ దౌర్జన్యయుతంగా తొలగించబడిన మోటాసింగు కూడా ఉపవాసవ్రతం ముగించాడు.

కాలేజీ వెనకగా కొన్ని గుడారాలు మాత్రంవేశారు. ఇవికూడా కొండవీటి కొయ్యబొమ్మలు పెట్టేందుకు పనికొచ్చేవే! ఇందులో సరిగ్గా నిలబడటానికిగాని కాలుచాచి పడుకునేందుకుగాని వీలులేదు. విద్యార్థులు పొందిన సహాయమిదీ!

విద్యార్థి సామాన్యం తమకు అపజయం కలిగినట్లు భావిస్తున్నారు. సోషలిస్టు నాయకులమీద నమ్మకముంచితే ఫలితం శూన్యమని గ్రహిస్తున్నారు. విద్యార్థి ఫెడరేషన్ ప్రతిష్ట ఇనుమడించింది. విద్యార్థి ఫెడరేషన్ ఒక్కటే పోరాటనాయకత్వం వహించగలదనే అభిప్రాయం దృఢపడుతోంది.

చిన్న కథ

హక్కు కోసం!

రచన
"శ్రీ మాన్సు"

పట్టణంఅంతా కూడా ఉట్టుడికినట్లు ఉడికి పోతోంది. కార్మికపేటలో ప్రవేశించిన పోలీసులారీ మళ్ళీ వెనక్కు తిరిగి వెళ్ళడంతో సంచలనం బాగా బయలుదేరింది. కార్మిక నాయకుణ్ణి అరెస్టు చేసి లారీలో ఎక్కించారు

ఫ్యాక్టరీలో సమ్మెలు మెరుపులాగ ఆరంభమయినాయి. పోలీసు సిబ్బంది బూట్లు చప్పుడు చేసుకుంటూ భయంకరంగా పట్నం కార్మికపేటలూ ఫ్యాక్టరీ ప్రదేశాల్లో దిట్టంగా తిరుగుతోంది

పట్టణ బజారు జీవితంలో మాత్రం ఇంకా ఏమీ మార్పు రాలేదు. కాఫీహోటళ్ళల్లోంచి సంగీతం చక్కగానే వస్తోంది. పళ్ళదుకాణాల్లో బేరాలు బాగానే సాగుతున్నాయి. రోడ్డు రెండుప్రక్కలా జనం సాగిపోతూనే వున్నారు. కార్లూ బళ్లూ సాగుతూనే వున్నాయి కాని మొట్టమొదటినుంచీ ఏదో వింతగానూ ప్రమాదంగానూ అగుపించే-అనిపించే విషయాలేవో మెదుల్తూనే వున్నాయ్ జరిగిన ప్రతి చిన్నవిషయం బజారంతనీ ఒక్కసారి పైకెత్తివళ్ళిరుదేస్తున్నట్లుంది పోలీసాళ్ళ పూలలకి...ఒక్కసారి అయిదారువందల కళ్ళు వాళ్ళకేసి చూసి... కాస్త భయపడి...మళ్లీ తమ దారిని తాము పోతూ ఎవరినో కాళ్లతో తొక్కెయ్యడమో ... ఏదో జరుగుతోంది జరగబోయే విషయమేమిటో తెలుసుకోవాలనుంది. మొత్తంమీద ఏదోఒకటి జరగటానికి వీలైనటువంటి పనిమాత్రం ఒకటి జరిగింది.

బజారుల్లో రంగురంగుల బట్టలు కట్టుకొని అరఫర్లాంగుకూడా నడవలేనివాళ్ళకి...జరిగినది అంత ముఖ్యవిషయంకదూ...ఎవడో అరెస్టయ్యాడు...కాని జరగబోయేది...తన లాభాలమీద దెబ్బ తీస్తుందేమో!

ఫ్యాక్టరీదుమ్ము కొట్టుకొనిపోయి.. నలుపు బట్టలతోటీ ... పొగుచుకొచ్చే ఎర్రకన్నుల తోటీ ... తిండిలేకపోయినా పనిచేస్తున్న కార్మికునికి మాత్రం......జరగపోయేదికాదు అంత ముఖ్యవిషయం... జరిగిపోయినదే... అరెస్టుచేయబడ్డ ప్రతికార్మికుడూ తనవర్గంలో ఒకభాగం...తనలో ఒక భాగం... అతన్ని జైలులో పెట్టడం... తననీ తన ఆశయాన్నీ జైలులో పెట్టడం...

కసీ ..క్రోధం...ఆరాటా గూడుకట్టుకొన్న కళ్ళతో పోలీసులకేసి నిర్లక్ష్యంగాచూస్తూ "నవ్వా...నీ 144 లెఖ్ఖచెయ్యం" అంటున్నట్లు నిర్భయంగా గుంపులు గుంపులుగా కార్మికులు బయలుదేరారు

ఎంత అమాయకుల్లాగా అగుపిస్తూ గుంపుల్లో కలిసి పత్తాతీయటానికి ప్రయత్నిస్తున్నారో... "వేటకుక్కలు" అంత నగ్నంగానూతమకోరల్ని బయట పెట్టుకుంటున్నారు

అణిచిన కొద్దీ పైకెగిరేబంతిలాగ...ప్రజాభిప్రాయం పూర్తిగా ప్రభుత్వానిక దూరమై ఎగిరి తనుపడాల్సినచోటు పడుతోంది... ఒక వీరుడు అరెస్టయితే వేలకొద్దీ వీరులు ముందుకొస్తున్నారు .. నాయకత్వం కోసం పోటీలు!

ప్రజల్లోంచివచ్చే నైతికబలం .. కార్మికవర్గ ఆశయానికి అసలైన పునాది... పోలీసులతో ప్రజాబలాన్ని అణచలేమని...మేధస్సుని ఇనపసంకెళ్ళు బంధించలేవని మరిచిపోయింది ప్రభుత్వం... గాంధీజీ పేరుతో కాయలమ్ముకున్న ప్రభుత్వం... అతని పేరిట హత్యాకాండసాగిస్తున్న అహింసాప్రభుత్వం!

హఠాత్తుగా నిశ్శబ్దాన్ని చీల్చుకువస్తూన్న విప్లవ సంగీతంలాగ వేలకొద్దీ కార్మిక గొంతుకలు నాయకుని విడుదలకోసం .. ఒక వరసలో... ఒకమోతై పట్టణాన్ని పూర్తిగా కదిపివేసింది!

పట్టణశాంతిపేరుతో... అహింసా సూత్రస్థాపనకోసం ఉన్న పోలీసుదళాలు...కేకలకి ఒక్కసారి హడిలిపోయి... ఆలోచనాశక్తి ఏమీ లేకుండా... ఆజ్ఞకు ఎదురుచూస్తున్నాయి

స్వాతంత్ర్యం ... ప్రజాస్వామ్యాలకోసం ఒగ్గిన గుండెలు...ధీమాగా...పోలీసుస్టేషన్ వైపు...తమ నాయకుణ్ణి తమ ఆశయాలనీ బంధించిన రాక్షసవ్యూహంవైపు ... పెరుగుతూన్న తోటి ప్రజలతో పాటూ...ముందుకు సాగుతోంది

సాధించదలచిన ఆశయానికీ ..రక్షించుకోవాలనే కుటిలనీతికీ ఎంతో తేడావుంది ... మనఃపూర్తి చేసే పనికీ ... చెయ్యాలని పనికీ ఉన్నంత తేడా...

కార్మికులు పోలీసుల చెయ్యిజారిపోతున్నారు...కార్మికనాయకుణ్ణి వాళ్ళకిక కనిపించనివ్వకుండా ... స్టేషన్ నుంచి సెంట్రల్ జైలుకి తీసుకపోవటానికి లారీ ఎక్కించింది...లారీ మలుపు తిరిగింది!

ఊరేగింపు మలుపు తిరిగింది!!

అన్ని వైపుల్నుంచి ఈలలు గోలలు చేశాయి ... అన్ని వేపుల్నించీ నాయకుని విడుదలకోసం పట్టుదలా ... హడావుడీ ... వుద్రేకం...స్లోగన్స్ హెచ్చినయ్.

లారీల్లో పోలీసులు తుపాకులకు పదును పెడుతున్నారు గుళ్లు ఎక్కించారు

ఏమి చెయ్యటానికీ తోచక లారీ వెనక్కు తిప్పబోయి వీలులేక పోలీసు డ్రైవర్ బ్రేక్ వేసి కూర్చుండిపోయాడు

వందలకొద్దీ జనం కారుకి అడ్డం పడుకున్నారు.

విడుదల ... విడుదల ... స్వేచ్ఛ ... స్వాతంత్ర్యం...

మా గుండెలమీద మీంచి నడిచైనా సరే మా ఆశయం...

మా రక్తాన్ని మడుగులు కట్టించైనా సరే మా ఆశయం ..లారీలు కార్యక్రమం ప్రారంభించాయి...చరిత్రసత్యాన్ని నమ్మిన ప్రజలు వెనుతిరగలేదు...మరింత ముందుకు నడిచారు

(మిగతా 16 వ పేజీలో)

నైజాం సరిహద్దులో నా అనుభవాలు

[నైజాం యూనియన్ సరిహద్దుల నుండి అనేక రకాల వార్తలు మా కార్యాలయానికి వస్తున్నాయి. యదార్థాలను తెలుసుకొనుటకు మా ప్రత్యేక విలేఖరిని కృష్ణాజిల్లా నందిగామ తాలూకా ప్రాంతాలకు పంపాం. తను జూచిన ఘటనల రిపోర్టును మా విలేఖరి తెలియజేశాడు. ఈ రిపోర్టును రెండు భాగాలుగా ప్రకటిస్తాం.

రిపోర్టులోని విషయాలువింటుంటే "సరిహద్దు ప్రాంతాలలో ప్రజలరక్షణకు అవసరమైన చర్యలన్నీ తీసుకొనబడ్డాయి" అన్న అసెంబ్లీ నాయకుడయిన గోపాల రెడ్డిగారి ప్రకటనను శంకించవలసి వస్తుంది. ప్రజాక్షేమాన్ని కోరి ప్రభుత్వం క్రింది సంఘటనల విచారించి బాధ్యుల శిక్షిస్తుందా? సం॥]

★

నైజాం సరిహద్దుమీది యూనియన్ గ్రామాల ప్రజలు పట్టణాలకు ఎగబడివచ్చారు రజాకార్లు దాడిచేశారేమో: మొత్తంమీద ఏదో ఉత్పాతం జరిగి ఉంటుంది. లేకపోతే మిడతలదండులాగ ప్రజలు ఇటు ఎందుకు వస్తారు?

ఇండియన్ యూనియన్ సైనికులు అప్రమత్తులై సరిహద్దులను కాపాడుతున్నారని విన్నామే! ఎంత ఆలోచించినా నాకేమీ అర్థం కాలేదు. తుదకు అడిగిచూద్దామనుకున్నాను వారి దగ్గరకువెళ్ళి, ఏమండీ! మీ గ్రామాలమీద రజాకార్లు దాడి చేశారా? అక్కడ యూనియన్ సైనికులు లేరా? అని అడిగాను." ఒక రైతుబిడ్డ నావైపుచూచి నిట్టూర్పు విడిచాడు. ఎందుకులేరు బాబూ! ఉండారు. ఉండారు కాని...అంటూ నోరు తెరిచాడు. ఏమనుకున్నాడోమరి టక్కున ఆగిపోయి అనుమానముగా నన్ను చూడసాగేడు.

"భయపడకు బాబూ! మరేమీలేదు. మీ కష్టసుఖాలు తెలుసుకోవాలని ఉంది, అందుకని అడుగుతున్నా అంతే. అంటూ రజాకార్లు మీమీద దాడి చేశారా?" అని మళ్ళీ అడిగినాను, లేదుబాబూ లేదు. వాళ్ళకు మేము అంతగా భయపడం. ఆనాంగముండా

* మా ప్రత్యేక విలేఖరి *

కొడుకులు మాగిూడికి వస్తే ఎదిరించాం. తరిమికొట్టాంకూడ కాని ఇప్పుడు మమ్మ చెండుకు తినేది ఆ యముల్లోళ్ళు కాదుగా!

ఆ కష్టజీవి గొంతుక వణికింది కళ్ళు చెమ్మగిల్లాయి. మరి మాట్లాడలేక పోయాడు.

నేను ఆ నిరుపేద కళ్ళల్లోకి చూస్తూ అలాగే శిలలా నిలుచున్నాను.

ఆయన దగ్గి గొంతు సవరించుకొని మెల్లగా అంటుకొన్నాడు.

మమ్మల్ని మా పల్లెల్ని రక్షించటాని కంటూ యూనియన్ సిపాయిలొచ్చారు. డేరాలు వేశారు. వారికి మేము చేతనైన సాయం చేశాం మన రక్షకులు వచ్చారుగదాయని సంతోషించాం. కాని వాళ్ళు మమ్ములను రక్షించటానికి బదులు భక్షిస్తున్నారు అన్నాడు.

వారు అక్కడ ఇండియన్ యూనియన్ సైనికులు చేస్తున్న దారుణ కృత్యాలను వర్ణించి కథలుగా చెప్పారు. అది నమ్మడానికి వీలు గాకుండా ఉన్నాయి. కాని చెప్పేది ప్రజలు నమ్మకపోవడం ఎలా! ఈ అనుమానాన్ని ఎందుకు, ఒకసారి చూచివస్తే తీరి పోతుందనుకున్నాను. వెంటనే ప్రయాణమై ఆప్రాంతాలకు వెళ్ళాను.

కొణతమాత్మకూరు సరిహద్దు గ్రామము, ఇది నందిగామ తాలూకాలో ఉంది. జనాభా దాదాపు వెయ్యి ఏ ముగ్గురో నల్గురో తప్ప మిగతావారంతా పేదరైతులు, కూలీలు, ఇది జమిందారీ గ్రామం.

ఈ గ్రామం వెలుపల ఇండియన్ యూనియన్ సైనికులు క్యాంపువేశారు. ఒకటి రెండు రోజులు ఏగొడవా లేకుండా శాంతంగానే గడిచినాయి. క్రమంగా సైనికులు జట్టులు జట్టులుగా గ్రామములోకి రావటము మొదలుపెట్టారు. నాటినుంచి ప్రజాహింస ప్రారంభమైంది. సైనికులు అడిగిన వస్తువులను చిల్లర వర్తకుడు ఇవ్వాలి. సమయానికిలేక లేవన్నా, అప్పు ఇవ్వనన్నా తన్నులు తప్పవు. పెట్టిన అప్పు అడిగినా ఇదే శిక్ష.

దీని ప్రక్క గ్రామంలో సారాదుకాణముంది. ఆ దుకాణదారుకూడ ఈ సైనికులకు సారా అప్పుగా పొయ్యాలి. వారు దయతలచి అప్పుతీరిస్తే సరేసరి, లేదా ఒక దణ్ణంపెట్టి ఊరుకోవాల్సిందే.

రోజూ సాయంత్రం కాగానే సైనికులు తప్పత్రాగి గ్రామాలలో ప్రవేశిస్తారు. ఏదో ఒక ఇంటికివెళ్ళి ఆ ఇంటి యజమానురాలిని కాఫీ కాచియివ్వమంటారు అది ఎటువంటి వేళ. సాయంత్రం 5 గంటలవేళ ఏరైతు ఇంట్లోనూ పాలుండవు. ఆమె పాలులేవంటే సైనికులు నోటనుఅనరాని పిచ్చికూతలన్నీ కూస్తారు. అందుకనే ఆ యిల్లాలు ఇల్లిల్లూ తిరిగి పాలుతెచ్చి కాఫీ కాచిఇస్తూఉంటుంది ఇది పగటితంతు.

ప్రొద్దుకుంకగానే స్త్రీలు బయటకు వచ్చే ప్రాప్తము లేదు. బజారులో కనిపించిన ప్రతి స్త్రీమీద సైనికులు బ్యాటరీలైటు వేస్తుంటారు. అర్ధరాత్రివేళ వచ్చి నిద్రపోతున్న

(మిగతా 16 వ పేజీలో)

స్వతంత్ర పండుగ

శ్రీ గోపాలం

పండుగ పండుగ
ఆగష్టు పదిహేన్
స్వతంత్ర పండుగ
స్వరాజ్య పండుగ
కష్టించే సృష్టికర్తకా ?
దోచుకుతిను ధనవంతునకా !

నూరేడుల జాతీయోద్యమం
అసంఖ్యాక కార్మిక కర్షక
పీడితజన కవోష్ణరక్తం
చిందించిన ప్రతిఫలమంతా
అధికారం పంచుకునేందుకు
మాసాతని, మేమంతొకటని
చెట్టి, శేక్, రాజు, నవాబు
సాగించిన కుట్రలఫలితం
ఫలించగ గంతులువేస్తూ
గద్దెక్కిన ధనికజాతికా ?
చేజేతల చేసినత్యాగం
చూచి చూచి శత్రువుకిచ్చి
మరొకసారి స్వార్థజాతిచే
వంచితులై, వ్యధతో నిండిన
శ్రామిక జనకుటుంబానికా,
తెల్ల నల్ల కోటీశ్వరులు
ఖండించిన భారతఖండం
మతంపేర మారణహోమం
"మెనార్టీ" మానవధంసం
అంతులేని ఆకలియాత్రలు
నిరుద్యోగ, నిరాశజీవన
శరణార్థుల అనంతయాత్రలు
స్వాతంత్ర్యపు చిహ్నాలా ?
రామరాజ్య రూపాలా !

తరతరాలు తమరక్తం
ఎరువులేసి పండించి
ప్రపంచానికింతతిండి
పెట్టే నా రైతుబాబు
జీవగడ్డ, జీవిగడ్డ
జమీందారు కాజేస్తే,
కోడెదూడ ధాన్యరాసి
ప్రభువులు దోచేస్తే,
ఇదిసత్యం, ఇదిధర్మం
ఇది న్యాయంకాదంటే
యం. యస్. పి. ఇనుపలాఠి
ఎముకలిరగ పొడిచింది,
ఢిల్లీలో ఖిల్లాప్రక్కన
కరాచీలో కోటలదాపున
మిన్నంటిన సుందరభవనం
నందన వనమందా నిలయం
"బెంగాలీ" సంగీతంలో
"ఇంగిలీషు" నాట్యానందం
కొసల్లేని సుఖ స్వప్నాలలో
ఆలింగన ఆవేశంలో
మత్తెక్కిన మహిపాసురులకు!
తమలాభాల్ దేశం పేరిట
విచ్చలవిడి గడించేందుకు
తమదోపిడి సుఖవంతంగా
సాగేందుకు అడ్డంలేదని
వికసించిన కోటీశులకా:?

జైళ్ళల్లో - ఆర్డినెన్సు
గోడల్లో - మరతుపాకి
మ్రోతల్లో-ఉరికంబపు ఉచ్చుల్లో..
దోపిడి నరికట్టేందుకు
ధనికుల పనిపట్టేందుకు
బాధలు వేదనలు లేని
బ్రతుకుల సృష్టించేందుకు
బాధ పడే "పీడితజన
రాజ్యము" నెలకొల్పేందుకు
పాటుబడే, భగత్ సింగు
భ్రాతలకా? నేతలకా?
పూర్వపుణ్య ఫలితంతో
గద్దెక్కిన మరుక్షణాన
చేసిన బాసలను మరచి
లంచాలకు "అడియే" నని
భూస్వాముల, జమీందార్ల
ప్రజాద్రోహ వర్గంతో
బాసచేసి, బానిసగా
పనిచేసే పెద్దలకా!
రానున్నది ఒక్కరోజు
పోనున్నది ప్రజకు "పీడ"
దరిద్రమంతా ఒకతావున,
ధనమంతా ఒక రేవున
చేరిన ఈ రోజుల్లో
దారిద్యం ఒకరోజున
ధనంమీద దూకుతుంది
ధనవంతుల శిబిరంపై
దరిద్ర నారాయణుల
తిరుగుబాటు-తిరుగుబాటు
ధనవర్గపు పిరికిగుండె
మోకాలున మీటుతుంది
జయంపొందు వర్గానికె
అధికారం అబ్బుతుంది
ఆవర్గం "పీడితవర్గం"
ఆదుర్గం "శ్రామిక దుర్గం"
ఆరోజే "పర్వదినం"
నవభారత "స్వర్ణదినం"
అది "భగతుని ఆవేదన"
అది "రవీంద్రుని బంగరుకల."

తెలంగాణా అంతా భూస్వాముల, దేశముఖులమయం. అత్యంత అధికభాగం పొలమంతా వీరిదే. నైజాం నవాబుకు అత్రఫ్‌బల్దా జిల్లాలో దాదాపు 50 లక్షల యెకరాలు సొంతభూమి ఉంది. అక్కడ రైతులకు ఎట్టి హక్కులూ లేవు. ఎట్టి సౌకర్యాలులేవు. నైజాంనవాబు ఉద్యోగస్థులు విచ్చలవిడిగా ప్రజలనుండి పన్నులు, లంచాలు వసూలుచేస్తారు. నైజాం నవాబు 2 కోట్ల రూపాయలు రైతులనుండి ప్రతి సంవత్సరం గుంజేవాడు. నైజాం తర్వాత వనపర్తి, గద్వాల, జటప్రోలు లాంటి సంస్థానాధీశులు, ముస్లిము పాయిగాలు, ఇతర జాగీర్దారులు — వీరందరిక్రింద హైదరాబాదులో మూడింట రెండు వంతుల పొలము ఉంది. మిగిలిన పొలంలో అత్యధికభాగం దేశముఖులు. బంజరు దారులు, ఇజారుదారులు, పట్టెదారులు, పటేలు, పట్వారీలక్రింద ఒక్కొక్కరికి వందలు, వేలు యెకరాలు ఉన్నాయి.

కుంటూ, వచ్చిన ఫలితం అనుభవిస్తూ ఉన్నారు. భూస్వాములవద్దనున్న వేల కొలది యెకరాలలో వారిజీవితానికి గావలసిన పొలం వదిలివేసి మిగిలినదంతా పంచుకుంటున్నారు. పశువులు, పనిముట్లు లేని వారికి భూస్వాముల పశువులు, పనిముట్లు పంచుతున్నారు. తాము క్రొత్తగా సాధించిన ఈ పొలాలను రక్షించుకోడానికి ప్రజలు, ఎన్నిత్యాగాలకయినా తయారు అవుతున్నారు. నైజాం మూకలతోను, దేశముఖు గూండాలతోను, తమ పొలాలను తిరిగి భూస్వాములకు స్వాధీనపరచజూచే ప్రజాద్రోహులకు వ్యతిరేకంగా పోరాడడానికి సంసిద్ధులవుతున్నారు.

వ్యవసాయక విప్లవం

పొలాలను పంచుకోవటప్పుడు యే సూత్రాననుసరించి పంచుకుంటున్నారు?

తరతరాలుగా తమ్ము పీడించుకొని తింటూ ఉన్న భూస్వాముల దోపిడి ఇకముందు సాగకుండా చేయడానికి, ఏ భూస్వామి

ఆదాయం తక్కువ కాబట్టి మరికొంత అదనంగా తరీ పొలాన్ని వదులుతున్నారు.

పాలేరు, వైరా మొదలగు ప్రాజెక్టుల క్రింద 30 యెకరాల తరీభూమిని వదులు

ఇచ్చివుంటే భూసా
సొంత పొలాలనుండి
కొనుక్కున్న రైతు
తీసి ఇస్తున్నారు.

★

దున్నేవానిదే భూమి

గ్రామాలలోను నూటికి 95 మంది పొలము లేని కూలీలు, బీదరైతులు, మధ్యతరగతి రైతులే ఉంటారు. వీరిమీద భూస్వాములు అనేకవిధాల పన్నులు, లంచాలు, ఊడిగం చేయించుకోవడమే గాక, అప్పులు నాగులు పెట్టి, ఇతరవిధాల అన్యాయంగా వీరి కొద్దిపాటి పొలాలనుకూడ, లాగుకుంటూ వచ్చారు.

ఈ దుర్భర పరిస్థితులు భరించలేక, ప్రజలంతా ఎన్నోపర్యాయాలు తిరుగుబాటుచేస్తూ వచ్చారు. గత రెండేండ్లుగా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం క్రింద, "దున్నేవానికే పొలము, ప్రజలకే రాజ్యము" కావాలంటూ పోరాడుతున్నారు. తమవద్ద భూస్వాములు అక్రమంగా లాగుకొన్న పొలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నారు. బీడుపెట్టివున్న పొలాలను రైతు కూలీలు తమలో తాము పంచుకుంటున్నారు. తామిదివరకు కౌలుకు చేస్తున్న పొలాలను సొంతంగా సాగుచేసు

వద్దకూడ మామూలు ఖుష్కీ 200 ఎకరాలకు మించకుండా వదిలి, తతిమ్మా పొలమంతా పంచుకుంటున్నారు.

నైజాంతోను, రజాకార్లతోను కలసి ప్రజలను విపరీత కష్టాలకు గురిచేస్తున్న దేశద్రోహులు, వారిఏజంట్లపొలాలు పూర్తిగ పంచుకుంటున్నారు. ప్రజలమీద తమ పూర్వపు దోపిడిని మానుకొని, ప్రజలతో కలసి జీవించదలచుకున్న భూస్వాములకే ఈ రెండువందల యెకరాల ఖుష్కీ వదలుతున్నారు.

అయితేరెండువందల ఎకరాల ఖుష్కీని వివిధ తాలూకాలలో, ఆయా స్థానిక పరిస్థితులనుబట్టి, భూమి సారాన్ని బట్టి, వ్యవసాయం చేసే పద్ధతుల ననుసరించి, వర్తింపజేయబడింది. సామాన్యముగ 10 ఎకరాల తరీభూమి, 100 యెకరాల మామూలు ఖుష్కీ వదిలి పంచుతున్నారు. భువనగిరి తాలూకాలో బావులక్రింద వ్యవసాయం

తెలంగాణాలో ...

తున్నారు. సారవంతమైన నల్లరేగడ ఖుష్కీభూమి అయితే 75 యెకరాల మొదలు 100 యెకరాలవరకు వదులుతున్నారు. ఒక యెకరము తరీభూమి $2\frac{1}{2}$ లేక 3 యెకరాల మంచిఖుష్కీ లేక 5 ఎకరాల మామూలు ఖుష్కీ లేక బీడుకు సమానంగా లెక్కగట్టుతున్నారు.

సమిష్టి కుటుంబంఅయితే స్వతంత్రంగా వ్యవసాయం చేసుకో గల్గి ప్రత్యేకకుటుంబాన్ని కల్గి ఉన్న ప్రతి పురుషునికి విడిపోతే ఈ పరిమితి ప్రకారం పొలంవుంచుతున్నారు. విడిపోక సమిష్టిగానే ఉంటే ఒక్కొక్కరికి మధ్యతరగతి రైతుపరిమితి ప్రకారం పొలం ఉండేటట్లు వదులుతున్నారు. ఎందుకంటే సమిష్టికుటుంబములోని ప్రత్యేక భాగస్థునికి ధనికరైతు పరిమితి ప్రకారం వదిలితే గ్రామంమీద ఆ కుటుంబం పెత్తనం చేయడానికిఎక్కువ అవకాశం ఉంటుంది.

సామాన్య కుటుంబానికి ఈ పరిమితి వర్తింపజేస్తున్నారు. పెద్ద కుటుంబమయితే మరికొంత అదనంగా వదులుచున్నారు. సామాన్య కుటుంబమంటే భార్యభర్తలు ఇద్దరు చిన్నబిడ్డలు ఒక ముదుసలి మొత్తం నలుగురు పెద్దతలలుగ లెక్కించే కుటుంబం.

అక్రమంగా ఈవరకు రైతులనుండి భూస్వాములుగాని లేక ధనికరైతులుగాని లాగుకొన్న పొలాలనన్నింటిని తిరిగి అసలు ఆసాములకు (సొంతదారులకు) ఇప్పించివేస్తున్నారు. భూస్వామిగాని, ధనికరైతుగాని ఆరీతిగ ఆక్రమించిన పొలాన్ని తిరిగి ఒక మధ్యతరగతి రైతుకుగాని లేక బీదరైతుకుగాని అమ్మివుంటే లేక కౌలుకు

ఒక మధ్యతరగతి
రైతునుండి గాని లే
పొలాన్ని ఆక్రమించి
యంగా లాగుకొన్న
ముందు తేల్చి పొల
ఇప్పిస్తున్నారు. కా
తరగతి రైతు దెబ్బతి
ఇరువురిమధ్య రాజీచేసి
డము గాని లేక సమిష్టి
కొంత అతనికి ఇవ్వడ
అయితే ఇలాంటివి చా
అక్రమముగా తీసుకు
దారులకు తిరిగి ఇపి
మధ్యతరగతి [illegible]
తోను కలసి [illegible]
న్నారు.

కౌలుదా

ఐదేండ్లకు పైగా
న్నిలేక ధనికరైతుల
చేసుకుంటూఉంటే
చేసుకొనే బీదరైతుల
వేస్తున్నారు. వారు
(మగతా) చెల్లించనవ

ర
(శ్రీ) శం

కౌలు చేసుకొ
రైతుఅయితే ఆ పొ
డానికి అతడు కృషి
ఏండ్లతరబడి సాగ
పొలం అనే భావం

...్యమి లేక ధనికరైతుల
...సలు రైతుకుగాని,
...గాని అంతపొలాన్ని

లోను కల్గియుంటే ఆ పొలం అతనికే వదలి వేయబడుతూంది. కాని అతడు దానిని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకకృషి ఏమీ చేయనప్పుడు పొలం పంపకంలో వ్యవ

అంటే నెలరోజులు మొదలు నాలుగునెలల కాలానికి వడ్డీగా సరికిసరి ధాన్యం తీసుకోవడమంటే నూరురూపాయలకు సంవత్సరానికి రు 1000 ల వడ్డీరేటు అన్నమాట! అందుచే ఈ పద్ధతిని పూర్తిగా మాన్పించి నూరురూపాయలకు నెలకు 8 అణాల వడ్డీ చొప్పున అప్పులిప్పించడానికి అప్పు ఇచ్చిన తేదీన ఉన్న ఖరీదుకు ధాన్యం కొల్పించడం, తాగి ఇచ్చేటప్పుడు అప్పటి ఖరీదు ప్రకారం ధాన్యం అప్పుగా చెల్లించడానికి ధాన్యం కొలిచే పద్ధతి తెస్తున్నారు. దానికి మొదటిమెట్టు అని కొన్నిచోట్ల నాగుల రేటు "పుట్టికి ఇద్దుం" అని (అంటె తీసుకున్న ధాన్యంలో పదోవంతుగా) నిర్ణయించి అసలు జరుపుతున్నారు.

పాత అప్పులన్నీ రద్దుచేశారు. ఒక సంవత్సరంనాడు తీసుకున్న అప్పులను మాత్రం, వ్యవసాయ కూలీలు, బీదరైతులు చెల్లించేటట్లుచేసి మిగిలిన పాతఅప్పులన్నీ రద్దుచేశారు.

చేయడానికి, శత్రువుతో ఢీకొని ఎన్ని నష్టాలయినా ఓర్చుకొని పోరాటానికి తయారుకావడం లేదు.

10 లక్షల యెకరాలకు పైగా రైతులకు స్వాధీనం!

ఆంధ్రమహాసభ నాయకులు, కమ్యూనిస్టుపార్టీ నాయకులు, అనేకచోట్ల ప్రజలనుసమావేశపరచి, నేడు నైజాంరాజును హైదరాబాదు సంస్థానాన్ని తుడిచిపెట్టి, రజాకార్లు, లంచగొండి ఉద్యోగస్తులు, నైజాంపోలీసు దాడులనుండి శాశ్వతంగా విముక్తిచెందడానికి ప్రజారాజ్య మేర్పరచుకోవాలని ఉద్బోధించారు. ఈ పోరాటంలో విజయం సాధించాలంటే నాటికి 90 మంది అయిన వ్యవసాయకూలీలు, బీదరైతులు ముందుకువచ్చి పోరాటంలో పాల్గొనేటట్లు చూడాలని, అలాచేయడానికి వారికి పొలం పంచిపెట్టాలని ఎత్తి చూపారు. ప్రజలను అటుస్తూ, నైజాంతో

...మి పంపకము

మరో మధ్యతరగతి
...బీద రైతునుండి
ఉంటే అతనుఆ వ్య
...వసాయాన్ని ప్రజల
...న్ని అసలుదారునికి
...దానివలన మధ్య
...కుండా ఉంటానికి
...ంత అతనికిమిగల్చి
పంట పొలంనుండి
...గాని జరుగుతుంది.
...తక్కువఅయినా
...్న పొలాలను సొంత
...స్తూ అదే మయాన
...ద్యమంతోను ప్రజల
...ట్లుకూడా చూస్తు

సాగు కూలీలకు బీదరైతులకు పొలం తక్కువగా ఉన్నప్పుడు కౌలుపొలం పంపకానికి తీసుకున్నా, ఆ రైతుకుమధ్యతరగతి రైతుజీవితస్థాయికి తగినప్పుడు ఆ కౌలుపొలాన్ని సమిష్టి పంపకంకోసం పూర్తిగాగాని కొంతగాని తీసుకొనిపంచుతున్నారు.

కౌలు చేసుకొనే రైతు, ధనికరైతు అయితే (కౌలుపొలంగాక సొంతపొలమే మధ్యతరగతిరైతుకన్న ఎక్కువగా ఉన్నవాడయితే) కౌలుపొలాన్ని తీసుకొని పంచివేస్తున్నారు.

మధ్యతరగతి రైతు, బీదరైతు, తమ పొలాలను కౌలుకిచ్చి ఉంటే వాటిని తిరిగి సాగుచేసుకోవడానికి వారికి వీలుంది. వానిపై కౌలురైతులకు శాశ్వతహక్కులు ఇచ్చుటలేదు.

వితంతువులు, మైనర్లు (యుక్తవయస్సు వచ్చి సొంతంగా వ్యవసాయం చేసుకోలేని బిడ్డలు) జబ్బువల్లగాని, తదితర కారణాల వల్లగాని సొంతంగా వ్యవసాయం చేసుకోలేనివారు, గెరిల్లాదళాలలో చేరినవారు, ప్రజాఉద్యమంలో పూర్తికాలం పని చేసేవారు తమ పొలాలను కౌలుకు ఇచ్చుకోడానికి అవకాశమివ్వబడుతూ ఉంది. కౌలురేటు పండిన పంటలో నాలుగవ వంతు, బావులక్రింద ఐదవవంతు అని నిర్ణయించబడింది.

నాగులుపద్ధతి పూర్తిగా ఆపుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. క్రొత్తపంట వచ్చినప్పుడు తాము అప్పుగాతీసుకున్న ధాన్యానికి, నాల్గవవంతు (సవానాగులు) లేక తీసుకున్నంత ధాన్యం (సరినాగులు) అదనంగా చెల్లించే పద్ధతి 'నాగులు' అంటారు.

సమశ్య

...స్వాముల పొలా
...పొలాన్ని కౌలుకు
...శ్వతంగా అకవులు
... ఆపొలాన్ని ఇచ్చి
...ట్టి శిస్తు కౌలు
...రంలేదు.

...న
...ర రెడ్డి

...వారు మధ్యతరగతి
...న్ని అభివృద్ధిచేయ
...ని ఉంటే అతడు
...యడం వల్ల అతని
ప్రజలలోను అతని

ప్రజలదే రాజ్యం

భూముల పంపకంలో వ్యవసాయ కూలీలకు, బీదరైతులకు భూములు ఎక్కువగా వచ్చేటట్టు ఎక్కువభూమిని పంపకానికి తీసుకరావడానికి చూస్తున్నారు. భూముల పంపకంలో వ్యవసాయకూలీలు, బీదరైతులు ఎన్నుకొన్న కమిటీలు చెప్పినట్లే చేయాలని, గ్రామరాజ్య కమిటీలు పంపకానికితెచ్చిన పొలాలను అవే పంచాలని నిర్ణయించుకున్నారు. కాని చాలచోట్ల గ్రామరాజ్య కమిటీలుకాని, భూమిపంపకానికి వ్యవసాయకూలీ బీదరైతు కమిటీలు గాని ఏర్పడలేదు. అందుచే అచ్చటిభూమి పంపకం అసలు జరుగకపోవడం, పంపకం జరిగినా వ్యవసాయ కూలీలు, బీదరైతులు సంతృప్తిపడేలాగున ఉత్సాహంతో ముందుకు వచ్చేలాగున జరుగుటలేదు. ప్రజలలో ఎప్పుడయితే ఈ ఉత్సాహం, పట్టుదల తేలేకపోతున్నారో అచ్చట నిర్బంధ విధానం కొంచెంఎక్కువయ్యేకొద్ది ప్రజలు తమ భూములు కాపాడుకోడానికి, సాగు

కలసిపోయిన దేశముఖు, జాగీర్దారుల పొలాలన్నిటిని పంచిపెట్టాలని, మిగిలిన భూస్వాములవద్ద అదనంగానున్న భూములనుకూడ పంచాలనీచెప్పి, తమ తమ కుటుంబాలలో అదనంగానున్న భూములను ముందుగా పంచిపెట్టమని గ్రామరాజ్య పంచాయితీలకు, అప్పజెప్పారు. ఈ ఆదర్శచర్యతో ప్రజలు ఎంతో ముందుకువచ్చి, ఇంతకు పూర్వంవలె ఒక్క బంజరు అన్యాయఆక్రమిత పొలాలనేగాక సొంతసాగు పొలాలనుకూడ పంచుకోడానికి ముందుకువచ్చారు.

ఇంతవరకు నేను సేకరించగల్గిన లెక్కలను బట్టి, భువనగిరితాలూకాలలో 200 గ్రామాలలో, 30,000 యెకరాలు పంచబడ్డాయి. 20,000 అన్యాయ ఆక్రమిత ప్రాంతాలు తిరిగిఇప్పించబడ్డాయి.

జన్గాము, వరంగల్ తాలూకాలలో 10 వేలఎకరాలురైతులకుస్వాధీనంచేయబడ్డవి.

(మిగతా ప్రక్క పేజీలో)

నల్లగొండ, సూర్యాపేట, మానుకోట తాలూకాలలో 50 వేల యెకరాలు పంచబడ్డవి

హుజూర్‌నగర్, మిర్యాలగూడెం తాలూకాల్లో 10 వేల యెకరాలకు పైగా పంచబడ్డవి.

ఖమ్మం, మధిర తాలూకాలలో పంపకం ప్రత్యేక ప్రాముఖ్యత కలది. వైరా ప్రాజెక్టులో 16 గ్రామాలలో 425 ఎకరాలు మాగాణి, 1700 యెకరాలు మెట్ట పంచబడినవి. వేంసూరు పట్టీలో (ఫిర్కాలో) కల్లూరు కుటుంబానికి 80 వేల యెకరాలు, మరో జమీందారు కుటుంబానికి 45 వేల యెకరాల భూమి ఉంది. ఈ ప్రాంతంలో 20 గ్రామాలలో ఈ కుటుంబాలకు సంబంధించిన పొలమంతా పంచిపెట్టబడింది.

పాల్వంచ తాలూకాలో భూమి అంతా పాల్వంచ జమీందారునిది లేదా అతని బంధువులది. అచ్చట సాగవుతున్న పొలంలో నూటికి ఐదువంతులు మాత్రమే కోయ రైతుల క్రింద. అదికూడ కౌలుకట్టుకొనే పద్ధతిలో ఉంది. అచ్చటి పొలమంతా కోయ రైతులకు శాశ్వత హక్కులతో, ఎట్టి కౌలు చెల్లించనవసరం లేకుండా సాగుకు ఇవ్వబడింది.

నల్గొండ వరంగలు జిల్లాలలో రెండువేల గ్రామాలలో భూస్వాములకు కౌలు చెల్లించనవసరం లేదని సాగుచేసుకుంటున్న రైతాంగమే పంటనంత అనుభవించవచ్చునని ప్రకటించడం వల్ల, లక్షలకొలది యెకరాలమీద ఎట్టి కౌలు చెల్లించక రైతులు అనుభవిస్తున్నారు. వీటిని గూర్చి సరియైన అంచనాల సేకరణకు కొరకు కార్యకర్తలు కృషిచేస్తున్నారు.

కాని మొత్తం కనీసం 10 లక్షల యెకరాలు రైతుల క్రిందకు యీ భూమి పంపక కార్యక్రమంలో వచ్చినట్లు అంచనా వేయబడుతుంది.

అన్ని ప్రాంతాలనుండి ఎచ్చ[illegible]తే భూముల పంపకం ముందుకుసాగిందో అచ్చట ప్రజలలో అపూర్వమైన ఉత్సాహము ధైర్యం పట్టుదల కన్పిస్తున్నదని ఏమయినా తన పొలాలను కాపాడుకోవాలని నైజాం మూకలతో పోరాడాలని ముందుకు వస్తున్నారని ఆ కార్యకర్తలు సంతోషంతో తెలియజేశారు.

(13 వ పేజీ తరువాయి)

ఇదివరలో మిలటరి రజాకార్లదాడులు భీభత్సాల్ల నిరాశ నిస్పృహలు వ్యాపించిన ప్రాంతాలలో కూడ భూమి పంపకంతో నూతన ఉత్సాహాన్ని పొంది వందలకొలది ప్రతి గ్రామంలో సమావేశమవుతున్నారు. ముందు తమ కర్తవ్యాలను చర్చించి కార్యరంగంలోకి దిగుతున్నారు పంచిన పొలాలలో సాగుకూడ ఆరంభమయినది

...ముతో చేరి ప్రజలకు, స్వాతంత్ర్యపోరాటానికి ద్రోహం చేస్తున్న ఈ ద్రోహులకు, ప్రజలు అనేక పోట్లు ఖతం చేస్తున్నారు. రజాకార్ల, నైజాం మిలటరీమీద దళాలు దాడులుచేసి చంపి తరుముకొట్టుతున్నాయి. మార్చి మొదలు జూన్ నెలాఖరువరకు నైజాం పోలీసులను, రజాకార్లను, దేశముఖులను, వారి ఏజంట్లను 500 మందికి పైగా ప్రజలు గెరిల్లాదళాలు నాశనం చేశాయి. 500 [illegible]

నైజాం నవాబు, దేశముఖులు

రైతులకు స్వాధీనమైన పొలాలను ఏరీతిగానైనా సాగుకానివ్వకుండా చేయాలని రోజు రోజుకు విజృంభించి వ్యాపిస్తూ ఉన్న ఈ విప్లవాన్ని అణచివేయాలని నైజాం నవాబు దేశముఖు జాగీర్దారులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ప్రతి పది లేక ఇరవై గ్రామాలకు ఒక సివిలు సెంటరు అని ఏర్పరచి అచ్చటి 20 నుండి 100 మంది పోలీసులను, రజాకార్లను [illegible]గు చేస్తున్నారు. ప్రతి సెంటరుకు ఒక తహశీల్దారును నియమిస్తున్నారు. ఈ సివిలు సెంటరుల నుండి చుట్టుప్రక్కల గ్రామాలమీద పెద్ద యెత్తున దాడి చేస్తూ చేతికి దొరికిన గ్రామ రాజ్యకమిటీల ముఖ్యులనుగాని, గెరిల్లాదళ సభ్యులనుగాని, లేక ఆంధ్రమహాసభ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల బంధువులనుగాని, వీరెవరూ దొరకకపోతే మామూలు ప్రజలను ఇద్దరు ముగ్గురిని ప్రజలముందు నిలబెట్టి కాల్చి చంపవేయుడం, ప్రజలను విపరీతంగా కొట్టి ఇండ్లు దోచుకోవడం సాగిస్తున్నారు. పొలాలను పంచుకుంటేను, దేశముఖులు, జాగీర్దారులు భూస్వాముల పశువులు, ధాన్యాన్ని పంచుకుంటేను, గ్రామాన్నంతా ధ్వంసం చేస్తామని బెదరిస్తున్నారు. పొలాలను దున్నుకొనే రైతులను కాల్చివేస్తామని బెదరిస్తున్నారు ప్రభుత్వానికి పన్నులు, లెవీ ధాన్యాల కట్టమని నిర్బంధిస్తున్నారు.

ఈ పోలీసులు రజాకార్ల వెంట దేశముఖులు, భూస్వాములు వచ్చి గ్రామముఖ్యుల ఇండ్లు, కార్యకర్తలను, దళసభ్యులను చూపిస్తున్నారు లేక ఆచోకీ ఇస్తున్నారు. నైజాం మిలటరి రజాకార్లు, దేశముఖు భూస్వామిగూండాలు తమ పొట్టన పెట్టుకున్నారు! కాని ప్రజలు లొంగడం లేదు గెరిల్లాదళాలు లేనిచోట కూడ తమ పొలాలను రక్షించుకోడానికి, తమ కుటుంబాలను రక్షించుకోడానికి తమ చేతికి వచ్చిన ఆయుధాలు తీసుకొని, (వడిశాలలు, బల్లాలు) ముందుకు వస్తున్నారు రోడ్లు త్రవ్వి దున్నివేసి నైజాం సైన్యాలకు యమయాతనలు కల్గిస్తున్నారు

లాయకుఅలీ - (నైజాం ప్రధాని) ఈమధ్య నల్లగొండలో పర్యటనచేస్తూ ప్రజల దెబ్బకు నిరాశ నిస్పృహలతో ధైర్యంచెడి పారిపోతూవున్న దేశముఖులకు హామీ ఇచ్చారు తిరిగి వారి భూములు వారికిచ్చివేయడానికి, నైజాం నవాబు తాము మా సైన్యశక్తినంతా వినియోగించి కృషిచేస్తామని ప్రకటించారు నైజాం నవాబు అతని సంస్థాపు చిహ్నాలు ఏమాత్రమున్నప్పటికి, తమకు తమ కుటుంబాలకు భద్రతలేదని, తెలంగాణా ప్రజలు తెలుసుకుంటున్నారు. తాము రెండేండ్లుగా సాగిస్తూ వచ్చిన పోరాట ఫలితంగా సాధించిన భూములు నైజాం నవాబున్నంతకాలం తమకు దక్కవని గుర్తిస్తున్నారు లాయకుఅలీ వాగ్దానాలు, రజాకార్ల బెదరింపులు దేశముఖుల ఆశలు, నైజాం నవాబు రాజ్యం - వీనిని భగ్నం కావించడానికి కృతనిశ్చయులై సాయుధ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకపోవడానికి కృతనిశ్చయులవుతున్నారు

కాంగ్రెసు నాయకుల ప్రజాద్రోహం!

కాంగ్రెసునాయకులు, తెలంగాణా ప్రజా విప్లవాన్ని, రైతులుసాగిస్తున్న భూమిపంపకాన్ని బలపరచడానికి బదులు, దానిని అణచడానికి, నడుముకట్టారు. స్టేటు కాంగ్రెసు నాయకులు, ఇండియను యూనియను కాంగ్రెసు నాయకులు తెలంగాణా ప్రజావిప్లవానికి నాయకత్వం వహించి నడుపుతున్న [కమ్యూనిస్టుల]తో యూనియను సరిహద్దులనుండి, యూనియను పోలీసులసాయంతో రైతాంగంపై దాడులు, దౌర్జన్యంచేస్తూ తమచర్యలు కప్పిపెట్టుకోడానికి కమ్యూనిస్టులమీద తాము చర్యతీసుకుంటున్నామని సమాధానం చెప్తున్నారు.

కమ్యూనిస్టులు జాగీర్దార్లతోను నైజాం నవాబుతో కలిసి పనిచేస్తున్నారని తప్పుడుప్రచారంచేస్తున్నారు. నైజాంతోను,

కాంగ్రెసు నాయకుల ఎత్తుగడలు

కమ్యూనిస్టులమీద తీవ్ర దుష్ప్రచారం చేస్తున్నారు స్టేటు కాంగ్రెసు పత్రికలలో సారధి) ఉన్నభూమిలాంటి ఆంధ్ర కాంగ్రెసు పత్రికలలో కమ్యూనిస్టులు రైతుల ఇండ్లు దోచుకుంటున్నారని, హత్యలు, ఖూనీలు చేస్తున్నారని, కాంగ్రెసువాదుల పొలాలను పంచుకుంటున్నారని, ప్రజలనుకొట్టి హింసిస్తున్నారని పచ్చిఅబద్దాలు యూనియను ప్రాంతమంతా ప్రచారంచేస్తున్నారు తమ వేలకొలది ఎకరాలు రక్షించుకుంటానికి, తమ పూర్వపు దోపిడిని యధాతథంగా సాగించుకుంటానికని స్టేటుకాంగ్రెస్ ముసుగు వేసుకొంటున్న దేశముఖు, భూస్వాములకు కాంగ్రెసుకు నాయకులు, దేశభక్తులుగా ముద్ర వేస్తున్నారు సరిహద్దు గ్రామాలలోను, ఆంధ్ర దేశమంతటా కమ్యూనిస్టు దౌర్జన్యాలని కాకమ్మ కట్టుకథలు వ్యాపింపజేస్తూ స్టేటు కాంగ్రెస్ నాయకులు యీ దేశముఖుల, ధనిక రైతుల రక్షణకు బూనుకొంటున్నారు

మునగాల పరగణానుంచి, నందిగామ, తిరువూరు, సత్తెనపల్లి సరిహద్దు తాలూకాల నుండి వీరు యూనియనుపోలీసుల సాయంతో తెలంగాణా గ్రామాలమీద దాడిచేసి పొలాలను పంచుకున్న రైతాంగం మీద చేసే దౌర్జన్యాలుచూస్తే, వీరు దేశభక్తులైనది లేక స్వార్థభక్తులయినది తేటతెల్లమవుతుంది!

వీరి కుటుంబీకులలో కొంతమంది నైజాంలో వుండి రజాకార్లు, నైజాంమూకలతో కలసి రైతాంగాన్ని అణచడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు మరికొంతమంది కాంగ్రెసువేషం రజాకార్లతోను కలిసింది, కాంగ్రెస్ నాయకులు వారి సంఘపోటీగాని, కమ్యూనిస్టులు కాదు. నైజాంను నవాబును శాశ్వతంగా సద్దెక్కించి ఉంచడానికి తయారయి, నేటికి కూడా రాజీబేరాలు చేస్తూ, నైజాంనవాబులొంగి వస్తాడని ఎదురుచూస్తున్నది ఇండియను కాంగ్రెస్ నాయకులు కాని కమ్యూనిస్టులు కాదు! హైదరాబాదునుండి యూనియను సైన్యాలు తొలగించి ప్రజలమీద విచ్చలవిడి దౌర్జన్యాలు గావించడానికి నైజాంకు ఆయుధాలు, మొన్న మొన్నటివరకు సాఫరాచేస్తూ వచ్చింది నెహ్రూ, పటేలు గార్లే కమ్యూనిస్టులు కాదు!

ఈ విషయం తెలంగాణా ప్రజలకు బాగా తెలుసు. తమతో ఎన్ని కష్టాలకు ఓర్చి రజాకార్లతోను, దేశముఖులతోను, నవాబుమూకలతోను పోరాడుతూ, తమ రక్తంతో తెలంగాణా యుద్ధభూమిని తడుపుతున్నది కమ్యూనిస్టులు కాని, సరిహద్దులకు పారిపోయిన కాంగ్రెసునాయకులు కాదని ప్రజలకు తెలుసు!

రేపు ఇండియను సైన్యాలు రజాకార్లను, నైజాంను లొంగదీయడానికని తెలంగాణా పైకి వచ్చినా, దేశముఖుల, భూస్వాముల పెత్తనం తిరిగి స్థాపిస్తారని, రైతుకూలీల భూములను తిరిగి దేశముఖులకు అప్పజెప్పడానికి లాయకుఅలీ, నెహ్రూ పటేలులు కలసి పనిచేస్తారని తెలంగాణా ప్రజలు విశ్వసిస్తున్నారు. వీరు కుట్రలు సాగనివ్వకుండా, తమ పొలాలు, తమ గ్రామ ప్రజాపరిపాలనను రక్షించుకోడానిక తెలంగాణా ప్రజలు కృత నిశ్చయులయి ఉన్నారు

సిగ్గుగొల్పే ప్రదర్శన!

కలకత్తా: వైద్యకళాశాలఆస్పత్రిలో స్త్రీల వార్డులోను ఒక నా బంధువు నొకామెను చూచుటకు వెళ్ళా.

నేను వార్డులోనికి ప్రవేశించేటప్పటికి డజనుమంది సాయుధ పోలీసులు, ఒక ఆఫీసరు మరికొంతమంది ప్రదేశంలో గుమిగూడి యున్నారు. నాకు కొంత విచిత్రాన్ని కల్గించింది యీ ప్రదర్శన. ముందుకు పోయేటప్పటికి అసలు సంగతి స్పష్టమయింది. ఈ పోలీసు పటాలం ఆస్పత్రిలో ఎట్టి దొంగతనాలు జరుగకుండా యుండనట్లు చూచుటకు గాను అట్టిపెట్టినది కాదు. మూడు నెలలనుండి డిటెన్యూగా అట్టిపెట్టబడియున్న బెంగాలు ప్రొవిన్షియల్ కిసాన్ సభ కార్యదర్శిని శ్రీమతి గీతాముఖర్జీ ఆవార్డులో చికిత్సపొందుతూంది. కొద్దిరోజుల క్రితం ఆమె టాన్సిల్సు (గొంతులోని చెడు కండలు) ఆపరేషన్ చేయవలసివచ్చాయి. ఇంకా స్వస్థత చిక్కకపోవుటచేత జైలుకు పంపక యిచ్చట అట్టిపెట్టబడింది. అందుచేతనే యీ పోలీసు పటాలాల విన్యాసాలన్నీ!

ఇంతేగాదు - మరికొన్ని విషయాలు కూడా రహస్యంగా తెలుసుకొనగలిగా. డిటెన్యూలకు ఆస్పత్రిలో యివ్వవలసిన వసతులసైతం గీతకు నిరాకరించబడినవి (ఉ. ప్రత్యేకంగా - [illegible] తెలుపవలెను) మలమూత్ర విసర్జనకు వెళ్ళునప్పుడు గూడ ఇద్దరు పోలీసులు తోడుగా దిమ్మంద కాపలా కాస్తూ కూర్చుంటారు. ఉన్నారోగ్యంలో హాస్పిటలులో నున్న ఆమె ప్రభుత్వంయొక్క "శాంతి భద్రతల రక్షణకు" ఏట్టి ప్రమాదం కలుగుతుందో? ఆస్పత్రిలోజరిగే ఘటనలన్నీ ఆశ్చర్యకరంగా అవమానకరంగా నున్నవి

ఇట్టి సంఘటనలు బ్రిటిష్ సామ్రాజ్య వాదులరోజులలో జరిగిన యువకులలోను, విద్యార్థులలోను తీవ్రక్రోధాన్ని రగిలించేయి. ఈపర్యాయం నేరస్తులు కాంగ్రెసు మంత్రులు. నూతన ప్రజాస్వామికానికి నిలబడే విద్యార్థులు యువకులు యీ అవమానకర చర్యలు సహించి ఊరుకుంటారా? ఇదేనా మనం యింతకాలం నుంచి శ్రమించి పొందుతున్న 'స్వాతంత్ర్య' విధానంయొక్క స్వరూపం? అని ప్రశ్నిస్తున్నా.

బీనాదాస్ గుప్త.

స్త్రీ మంచముమీద కూ... (10వ పేజీ తరువాయి) లంచము ఇవ్వవలసి...

ప్రసవింగాడా ఆప్రక్కనే

పరలో మంచముమీద నిద్రిస్తున్న ఆమె భర్తను ...రీక్రతో నో తెరవిరిస్తే నాలుగైదు ధీవెనల ...నో తీపి లోనికిపోయి మంచినీళ్ళు తెస్తుం ...డు పాపమార్తి ... గజ జంగాడుకూ ...నికిపోతే ఆమె ప్రాణాలు కుప్పెటు పెట్టి ...సి జీవచ్ఛవములా అవుతుంది. ఇన్ని ...వ ...వాలను, బాధలను భరిస్తూ నక్కనపేనుల్లా ...తులు, కూలీలు పడి ఉంటున్నారు నోరు ...గుప వీలు లేదు, ఇలా ఉన్న వారికి ...వు ...బ్బలు తప్పవు.

ఆరోజు తెల్లవారకట్టూమున దాగాపు ...0 మంది సైనికులు గ్రామాన్ని ముట్టడించారు. ...రుషుల సందరిని ఒకచోటుకి తెచ్చి మంగ... ...గు చింతగిరికెలతో చాకబాదారు. ...భూపతి రామయ్య ఒక వృద్ధరైతు, నిరుపేద ...ల్లలు కలవాడు. పైగా ఆయనకు కళ్లుకూడ ...గా కనపించవు. ఆయన్ని రక్తము కక్కే... ...రకు కొట్టారు ఈ విధముగా గాదాపు ...00 మందిని హింసించారు

ఆరోజు సాయంత్రము కొందరు సైని...లు తొర్లగుండిపాడు గ్రామం వెళ్లారు ...ది కోణత మాత్మకూరుకు సమీపమున ...న్నది. అది అక్కడ తలమునగ కల్లు తెగ... ...తాగారు. గోపయ్య అనే రైతుఇంటికి వెళ్ళి ...ఫీ కాయించు మన్నారు అయిన ఇప్పు... అక్కడ పాలు దొరుకుతాయంటే ఊరంతా ...రిగి ఎలాగో పాలుతెచ్చి కాఫీ కాయించి ...చ్చేదాకా అతనిని పట్టికొట్టారు ...ంత ...తో ఊరుకోక బండికట్టి కోణత మాత్మ... ...రూరు వరకు ...రమ్మన్నారు ఆయన ఎడ్లు ...ప్పుడు ఇంటివద్ద లేవు అయినా మరోరైతు ...డ్లు తెచ్చి బండి కట్టేదాకా అతనిని హింసిం... ...రు. కోణతమాత్మకూరు మీద దాడిచేసినది ...ఒక్కసారి కాదు నాలుగైదు రోజులు ...దే విధముగా హింసించారు

జమిందారు అతని తొత్తులు ఈ హింసా ...ండకు కారణమని ఊరూ వాడ అనుకుం...న్నారు ఈ జమిందారీ తొత్తులలో మున...బు ఒక పెద్దభూస్వామి ప్రభుస్వు... నిన్న ...న్నటిదాకా ఈ ప్రభుద్దులిద్దరు కాంగ్రెసు ...రుచెప్పితేనే దుమ్మెత్తి పోసే వారు. ఈ మునసబు లంచగొండి గ్రామములో ...వు జనించినా, మరణించినా ఇతనికి

లంచము ఇవ్వవలసి ...దే రైతు పొలాన్ని అమ్ముకున్నా, కొనుక్కున్నా ఇతనికిముడుపు చెల్లించవలసినదే. ఆ రెండోభూస్వామి మరీ ...మనిషి, జూదగాడు, త్రాగుబోతు, వ్యభి... ...చా ప్రపంచంలో దుర్గుణాలన్నీ ఇతనిలో మూర్తీభవించి ఉన్నాయి. ఈ ఇద్దరిని పూర్వమునుంచి గ్రామస్తులంతా అసహ్యించు కునేవారు ఇప్పుడు కాంగ్రెసు పేరుతో ఈ నీచులిద్దరూ ప్రజలపైన తమ కున్న కసను తీర్చుకొనుచున్నారు.

స్వాతంత్ర్య భారత దేశములో నైజాం సరిహద్దునగల యూనియన్ గ్రామాల తెనుగు ప్రజలు అనుభ వించుచున్న స్వాతంత్ర్యము ఇలా ఉన్నది కాంగ్రెసు మంత్రుల పరి పాలనలో వారి పోలీసులు అహింసా యుతముగా తమ బాహుబలాన్ని ప్రదర్శించి ఈవిధముగా శ్మశా... శాంతి నెలకొల్పుతున్నారు.

[ఇంకా ఉంది]

తుపాకులు అందుకున్నా... (9వ పేజీ తరువాయి) నవ్వారు కార్మికులూ...

యు.. చరిత్రసత్యాన్ని తెలుసున్న ప్రజలు ఎండా కండకిదంపలేదు.. మరింత పైకత్తారు...

ట్రాములు షెడ్డులకేసి తిరిగిపై ..బస్సులు ఆగిపోయాయి...స్కూళ్ళలో విద్యార్థులు వేలువేలుగా రహదారిమీదకి దుమికారు... షాపులన్నీ వాట్లంతట వే మూసుకున్నాయి... ఒకే నిశ్చితాభిప్రాయం ఆ దర్శించి కట్టేసింది .

నిర్బంధవిధానం నశించాలి... ప్రభుత్వపు ఆఫీసుల్లో గుమాస్తాలు కలాలు ముడిచారు .. ఊరేగింపులు ..స్లోగన్స్...

పట్టణ పీడితజనమంతా... ఎందుకో తెలీ కుండా తమనెత్తిమీద ఊరేగించుకొంటున్న నలుగుర్ని మోస్తున్న అశేష జనసామాన్య మంతా...తమ హక్కులకోసం... పోరాటా నికి సిద్ధమయ్యారు ..

ఆకాశంమీదనుంచి కిందకుచూసే గద్దను తన ఎరలన్నీ కలిసి తన్నుమింగవస్తున్నట్లు తెలిసి భయపడి రెక్కలువిదిల్చి మరింత దూరం పారిపోయింది ..

సమ్మెమూలాన పాలుదొరకని పసిపాప "కేర్ కేర్"మని యేడ్చియేడ్చి ప్రభుత్వాన్ని "నువ్వేకారణం" అని తిట్టి తిట్టి తనకోసం పోరాడుతూన్న పెద్దవాళ్ళమీద ధైర్యముంచి నిదురపోయింది అలిసిపోయి...

ఎక్కడో దూరాన పోలీసులమధ్యవున్న ప్రభుత్వపు కోటలలోంచి... కార్మికులు ప్రభు త్వాన్ని హింసతో ఒత్తిడి తీసుకురావటానిక చూస్తున్నారని పసుపురంగు అహింసా కాగి తాలు వచ్చిపడ్డాయ్ ఒంటిమీద గాయాలని ...ముకుంటూ ...చాలా గట్టిగా... ...గా నవ్వారు కార్మికులూ... గుమాస్తాలూ . అంతా దుమ్ముకొట్టుకుపోయి చిరిగిపోయిన కాగితపు పీలికలకేసి చూస్తూ .... లారీవైపు తోసుకెళ్ళిన ప్రజానీకం నాయ కుణ్ణి బలవంతంగా కిందకి ప్రజల్లోకి లాగింది

నాయకుడు విడుదలయ్యాడు...

◆ ◆ ◆

మృతవీరుల స్మరణకోసం ..నవయోధుల సృజనకోసం సాయంత్రం జరిగిన మహా సభలో...ఉత్సాహం గర్వంతో పాటూ... కసీ...ముందుపోరాటానికి సంసిద్ధతా స్పష్ట ముగా కనిపించాయి ప్రతీ ఒకని కళ్ళల్లో..

"వేటకుక్కలు" పళ్ళు కటకట లాడించి చేతులు నలుపుకున్నాయి..

మర్నాడు ఉదయం. .నిరాశతో సకిలిం చిన ఫ్యాక్టరీ యజమాని గొంతుకతో పాటూ ఫ్యాక్టరీగొట్టం "బొయ్యి"మని కూత పెట్టింది

అధిక వేతనాలకోసం నాయకుడు నోటీ సిచ్చాడు అధికారులకి...తమ చివరి ఆయు ధాన్ని ఉపయోగించాల్సొస్తుందని జ్ఞాపకం చేస్తూ...

అహింసా సంస్థాపనార్థం...పీడిత ప్రజల రక్షణార్థం ప్రభుత్వానికి పట్టణ అధికార్లు మిలటరీకోసం అర్జీలు పెట్టుకున్నారు !

కార్మికుల పేటలో ఆనాడు ... ఎర్ర బావుటా మరింత ధీమాగా ధైర్యంగా ... పీడితజన వర్గాలన్నింటికీ తన పోరాట సందే శాన్ని ధైర్యాన్నీ యిస్తూ ... కార్మికుల హృదయాలలా గర్వంగా రెపరెపలాడుతూ పైపైకి ఎగిరింది !

ప్రజావాణి

[ఈ శీర్షిక క్రింద పాఠకులు ఒక పావుటావుకు మించకుండా వివిధ సమస్యలపైన తమ అభిప్రాయాలను పంపితే ప్రచురిస్తాం —సం]

బెంగుళూరు విద్యార్థి కాంగ్రెస్ మహాసభలు

ముఠాకొట్లాటలతో పోలీసుల ఆహ్వానం

మిత్రమా!

విద్యార్థి కాంగ్రెసు మహాసభను గురించి స్టూడెంటులో మీరు ప్రకటించిన వ్యాసం చదివాను. నేను మీ వ్యాసంలోని విషయాలతో సంపూర్ణంగా అంగీకరిస్తాను. అయినప్పటికీ మహాసభ సమయంలో జరిగిన కొన్ని సిగ్గుచేటయిన ఘటనలను మీ పాఠకుల దృష్టికి తేదలచా. మహాసభలో రెండు పక్షాలమధ్య—(నర్మముఠా - సోషలిస్టుముఠా) పోరాటం ప్రారంభమవగానే పోలీసులు పిలువబడ్డారు. సోషలిస్టు ప్రతినిధులు బలవంతాన సమావేశం నుండి బయటికి గెంటివేయబడ్డారు.

ఈ విషయం నేను విద్యార్థి కాంగ్రెసు యెడ యెట్టి స్పర్థతోను వ్రాయుటలేదు. "స్టూడెంటు"లో మీరు ప్రకటించిన వ్యాసంలో యీ సంఘటన ఉదహరించబడి యుండవలసినది. యీ ఘటన విద్యార్థి కాంగ్రెసు నాయకులు ఎంత నీచస్థితికి దిగజారినదీ విద్యార్థులు తెలుసుకొనుటకు తోడ్పడుతుంది. విద్యార్థి కాంగ్రెసు యీ రోజున విద్యార్థి ఐక్యత కొరకు పోరాడు సంస్థగా చిత్రింపబడుతున్నది కనుక యీ ఘటన ముఖ్యంగా విద్యార్థులకు తెలియవలసి వుంది. ఒక సంస్థ అన్ని పక్షాల విద్యార్థులను ఐక్యపరుస్తామని ప్రగల్భాలు పలుకుతూ—మరోప్రక్క ఆ సంస్థ ఐక్యతనే నిలబెట్టుకొనలేక ప్రతినిధులలోని ఒక వర్గాన్ని బయటికి నెట్టుటకు పోలీసు సాయం కోరవలసిన స్థితికి దిగజారినప్పుడు మనం చెప్పగలిగిందల్లా మోసానికి దగా కోరుతనానికి గూడ ఒక హద్దున్నదని మాత్రమే

బెంగుళూరు ప్రజలు, విద్యార్థులు యీ మోసంయెడ తమ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియజేశారు. మహాసభ అనంతరం తన పక్షవాదనను తెలియజేయుటకు గాబోలు రవీంద్రవర్మ (అధ్యక్షుడు - అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు) పత్రికా విలేఖరులనాహ్వానించాడు. ఒక్క విలేకరికూడ యీ సమావేశానికి హాజరు కాలేదు. రెండవపక్షం మూడు పర్యాయములు - వరుసగా మూడు రోజులు విద్యార్థుల సభ జరుప ప్రయత్నించారు కాని ఒక్క విద్యార్థి యీ సభలకు హాజరు కాలేదు

నేను యింకొక ముఖ్యవిషయాన్ని గూడ చెప్పవలసివుంది. గత సంవత్సర రిపోర్టు ప్రవేశపెడుతూ మిస్టర్ గోల్ - (నిరుడు సంవత్సరము విద్యార్థి కాంగ్రెసు ప్రచారక కార్యదర్శి - నేడు చీలిపోయినముఠా అధ్యక్షుడు) ఒక ముఖ్య విషయాన్ని అంగీకరించాడు. అతను విద్యార్థి కాంగ్రెసు, రాష్ట్రీ కాంగ్రెసు సంఘాలచేతను, రాష్ట్రమంత్రుల చేతను నెలసరి విరాళాలరూపంలో పోషింపబడుతుందని ప్రకటించాడు. విద్యార్థి కాంగ్రెస్, విద్యార్థుల శ్రేయస్సుకన్న, ప్రభుత్వ అవసరాలకు ముఖ్యంగా పాటుబడుటలో పైవిషయం తెలిసిన తర్వాత యిప్పుడు విచిత్రపడవలసినది ఏమీలేదు. ఇందుకనే కాబోలు విద్యార్థుల పోరాటాలను వ్యతిరేకించుట లేక మొదటిలోనే విచ్ఛిన్నం చేయుటకో విద్యార్థి కాంగ్రెసు నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఏమయినా సన్నాయి పాడేవాడినిబట్టి సుతిగాడు సర్దుకుపోవలసినదేగా!

—ఓ పి కాగన్

దోషులెవరు?

మన హిందూదేశంలో కాశ్మీరు, నిజాము కల్లోలాలు అట్లుయుండగా, కమ్యూనిస్టులను, రైతు, యువజన నాయకులను, పట్టుకోవటం అనే పద్ధతిమీద, జరుగుచున్న ఘోరం అత్యంత విషాదం. కాని మన జాతీయ పత్రికలు కమ్యూనిస్టులే దౌర్జన్యములు చేస్తున్నారని మామూలుగానే జరిగేయని అసత్యమైన వార్తలు ప్రకటించి ఆంధ్ర ప్రజానీకన్ను మోసపుచ్చే. ఈ వార్తలు నిజమని నేనుకూడా నమ్మితిని. ఇవి ఎంతవరకు నిజమో తెలిసికొని, ప్రజలకు తెలియ[illegible]టన్నై నేను జూలై 18వ తేదీ మొదలు 24వ తేదీవరకు దివితాలూకా, గన్నవరం తాలూకాలోని చాల గ్రామములు తిరిగి ప్రజలను కలుసుకొని పరిస్థితులు గురించి ఏమిటని అడిగితే వారు మిలటరీ చేస్తున్న ఘోర విషాదవార్తలు చెప్పుతుంటే నాకు విచారం వచ్చినది. అది మా [illegible] చెపితే [illegible] వలసిందే కాని, వ్రాస్తే లాభంలేదు. ఇకనైన ప్రభుత్వం నిజపరిస్థితులు, తెలిసి దోషులను శిక్షింపవలెనని ఆశిస్తున్నాను.

పుల్లేటికుర్రు
18—8—48 } వక్కలంక భీమేశ్వరశర్మ

కాంగ్రెస్ రాజ్యంలో విద్యా విస్తరణ?

బీహారు కాంగ్రెసు మంత్రివర్గం విద్యా 'విస్తరణ'కు ఎంత కృషిచేస్తోందో ఈ ఒక్క ఘటన పరిశీలించితే బోధపడుతుంది

గత సంవత్సరం పాట్నా కాలేజీలో ప్రథమ సంవత్సరం ఆర్ట్సు స్టూడెంట్సుకు 250 సీట్లుండేవి. సీట్లు పెంచటానికి బదులు కాంగ్రెసు మంత్రివర్గం ఈ సంవత్సరం ఈ సంఖ్యను 150 కి తగ్గించి పుణ్యం కట్టుకుంది. తెర వెనుక రికమెండేషన్లూ, లంచాలూ, మొహమాటాల తతంగం జరుగుతోంది. ఈ 150లో ఎవరి పేర్లుంటాయో! ఎవరి 'అదృష్టం' ఎలా ఉందో! అని విద్యార్థులు కాచుకూర్చోవలసి వచ్చింది.

ఇదీ కాంగ్రెసు రాజ్యంలో 'విద్యావిస్తర కార్యక్రమం'!

ఇంద్ర ప్రసాద్,
పాట్నా, జూలై 22

(7 వ పేజీ తరువాయి)

సీమ మహాసభ స్థాయీసంఘ సమావేశంలో "దేశమంతట శాంతి పరిస్థితులు యేర్పడేవరకు రాష్ట్రనిర్మాణ సమస్యను వాయిదా వేయవలసిందని కోరుతూ తీర్మానించబడింది. స్వామి వెంకటాచలంచెట్టి నెల్లూరు మద్రాసుతో కలిపి ప్రత్యేకరాష్ట్రం చేయమని సలహా యిచ్చారు. యిలా జాతీయ దురహంకారాలు ప్రాంతీయాభిమానాలతో కీచులాడుకుంటూ వుంటే ఆంధ్రరాష్ట్రం ఎలా సిద్ధించుకుంటారో దేవుడికే తెలియాలి. మద్రాసు మాదనటానికి ఆంధ్ర కాంగ్రెసునాయకులు గాని, ఆంధ్రమహాసభ గాని ఆ పట్నంలో ఆంధ్రుల మెజారిటీని చెప్పలేరు. చరిత్ర వాణిజ్యం యేవేవో కుంటిసాకులు తెచ్చారు. ఒక ప్రాంతం యే రాష్ట్రంలో చేర్చబడాల అనే దానికి యివే కొలతబద్దలయితే, రజాకార్ నాయకుడు కాసిం రజ్వీ చెప్పేవాదనను యెలా కాదనగలుగుతాం? చారిత్ర దృష్ట్యా హైదరాబాదు సంస్థానం ముస్లింలదేనని మతదురహంకార వాదనలతో నేకదా అతడు ప్రజాపరిపాలనను వ్యతిరేకించేది. యీ విధంగా ఆంధ్ర కాంగ్రెసునాయకులు ప్రజాస్వామ్య సూత్రాలను మట్టిగలిపి జాతీయ దురహంకారపు కీచులాటలలో భాగస్వాములుగా అవుతు, ఆంధ్రరాష్ట్రం వస్తుందని ప్రజలలో భ్రమలు కొలుపుటచూస్తే ఆశ్చర్యము వేస్తోంది

ఆంధ్రరాష్ట్రం సిద్ధించాలంటే ఒకే ఒక మార్గం వున్నది. చరిత్ర వాణిజ్యం వగైరా కుంటివాదనలను మానివేయాలి ప్రజాస్వామ్య సూత్రాలమీద నిలబడాలి ఆంధ్రులు మెజారిటీగావున్న ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని కోరాలి యిదమిద్ధమని తేలని ప్రాంతాలు వుంటే వయోజన ఓటింగుద్వారా మెజారిటీ ప్రజలు యెటు కావాలని నిర్ణయిస్తే ఆ రాష్ట్రంలో చేర్చాలి

అన్నిటికన్న ముఖ్యమయింది ఆంధ్రులలో ఐకమత్యం సాధించాలి సర్కారు రాయలసీమ తగువులను పరిష్కరించాలి వెనుకబడి వున్న రాయలసీమ ప్రజలకు నూతన ఆంధ్ర రాష్ట్రంలో ఆర్థిక సౌష్టవము కలుగచేస్తామని హామీయివ్వాలి ఆంధ్ర ప్రజలందరు ఐక్యమై ప్రజాస్వామ్య సూత్రాలమీద తమిళ, కేరళ, కర్నాటక ప్రజలతోటి చేతులుకలిపి కాంగ్రెసు నాయకత్వంయొక్క కుటిల రాజనీతినిభగ్నంచెయ్యాలి భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయమని డిమాండుచెయ్యాలి కాంగ్రెసు నాయకత్వం వినకపోతే ఐక్య ప్రజాపోరాటానికి పూనుకోవాలి.

ఖైదీలం మనమంతా ఖైదీలం

("—జైలుగోడలమీద ఒక రైతుబిడ్డ రచించిన గీతం యథాతథంగా—")

★

ఖైదీలం మనమంతా ఖైదీలం
స్వతంత్రభారత ప్రభుత్వ ఖైదీలం-
నిరుపేదలు బీదలు రైతులకై
నిల్చిన పాపాలకే మనమంతా॥-
మలమలమాడే ప్రజలనుదోచే
దోపిడీగాండ్ర నెదిర్చినందుకు॥-
నాజీనైజాం నరకాసురుడితో
రోజీబేరం వలదన్నందుకు॥-
టాటా బిర్లా జమిందారులందరూ
సాగించే పరపీడన పాపాలపై
పోరాడే మనమంతా ఖైదీలం॥-
కార్మిక కర్షక యోధులందరూ
కలసి నిర్మించే భూతలస్వర్గం
రావాలని పోరాడే మనమంతా
ఖైదీలం ఖైదీలం
స్వతంత్ర భారతప్రభుత్వ ఖైదీలం.

చందాదారులకు

★

సంవత్సరానికి	..	5-8-0
6 నెలలకు	...	3-0-0
3 నెలలకు	...	1-8-0

కాంగ్రెసువారి రాజ్యం—ఆంగ్రేజీ పాలనమ్ము ఆంధ్రులకొకటే
ఏం గ్రహచారం మన రాష్ట్రం—గ్రీష్మపు పిల్లమేటి సామ్యమ్మె జరూ!

* శ్రీ శ్రీ 'ఆరుద్ర' — విశాలాంధ్రనుంచి *

కాజ ఫిర్కా

ఫిర్కాలో నిడమోలు, పెదముత్తేవి, కొండవరం, మొవ్వ, కోసూరు, పెదసనగల్లు, భట్లపెనుమర్రు, చినముత్తేవి మొదలగు 30 గ్రామాలలో ఊరేగింపులు బహిరంగ సభలు జరిగాయి "వచ్చిన స్వాతంత్ర్యం ధనికులకు - నిరుపేదలకు నిర్బంధవిధానం" "పోలీసుజులుం నశించాలి" "తెలంగాణ ప్రజలకు ఆయుధాలివ్వాలి" మొదలగు నినాదాలురాసిన వాల్ పోస్టర్లు 14 వ తేది రాత్రి అన్ని గ్రామాల్లోనూ అంటించబడ్డాయి తెల్లవారేసరికి ప్రజలు కమ్యూనిస్టుపార్టీ, కర్షక కార్మిక శక్తి పోయిందనుకున్నాం - కాదు ఇదుగో చూడండి అంటూ ఆశ్చర్యంగా చూచారు. ప్రతిగ్రామంలోనూ ఎర్రజండా, యువజనపతాకం ఎగురవేయబడ్డాయి. మొత్తం 2000 మంది ఊరేగింపుల్లో పాల్గొన్నారు

కాంగ్రెసువారు, వ్యతిరేకులు అనేకచోట్ల సభలను భగ్నంచేయాలని ప్రయత్నించి విఫలులయ్యారు చివరకు భట్లపెనుమర్రులో గాంధీజీ విగ్రహప్రాంతంలో జండా ప్రతిష్టించరాదని పట్టుబట్టి చివరకు ప్రజలంతా చెప్పటంతో మాట్లాడక ఊరుకున్నారు కాని ఇంతలో ఊరుకోక ఊరిలో కొట్లాట జరుగుతుందని పోలీసు రిపోర్టుచేశారు పోలీసువచ్చి బజారులోని ఎర్రజండాలు పీకివేసి ముగ్గుర్ని అరెస్టుచేశారు

రాజమండ్రి

కమ్యూనిస్టుపార్టీ, యువజన, మహిళా సంఘాల ఆధ్వర్యాన బహిరంగసభలకు పోలీసుల నిరోధంవున్నా, విరివిగా ప్రచారం జరిగింది 600 వాల్ పోస్టర్లు అంటించబడ్డాయి. 3000 పైగా కరపత్రాలు పంచబడ్డాయి. మేగఫోను కొట్టాలద్వారా ప్రచారంలో 2 వేల మంది ప్రజలకు స్వాతంత్ర్యంయొక్క బూటకత్వం తెలియచేయబడింది చివరిరోజున కాంగ్రెసువారి బహిరంగసభలో ప్రజలు ప్రశ్నలువేసేసరికి సభ ముగిసిందని నాయకమ్మన్యులు తప్పుకున్నారు

కపుతరం

తాలూకా రైతుసంఘ ప్రెశిడెంటు కానూరు బలరామయ్యగార్ని ఉమామహేశ్వరరావుగార్ని అరెస్టుచేశారు, జైలులో సిరోపనములతో బాధపడుతున్న అతనికి మందులిమ్మని అడుగగా బలరామయ్యగార్ని లాఠీ చార్జీచేశారు

నూజెళ్ళ, చిరిచింతల : గ్రామాల్లో బహిరంగసభలు జరిగాయి. వెంకటరావుగార్ని అరెస్టు చేశారు.

గుడ్లవల్లేరు, అంగలూరు : గ్రామాలలో అంటించిన వాల్ పోస్టర్లను కపుతరం సబిన్ స్పెక్టరు వచ్చి చింపించాడు.

ఉప్పుగుండూరు

ఊరేగింపుకు జండా ప్రతిష్టాపనకు కాంగ్రెసువారు పోలీసులు అటకాయించారు రూల్సు సంగతి ఏమైనా మీరుమాత్రం ఊరేగింపు జరిపేందుకువీలులేదని పోలీసు చెప్పాడు ప్రజలు 144 సెక్షన్ లేనప్పుడు ఊరేగింపు జరిపితే నీ వడ్డకటు మేమిటని, ఊరేగింపును సాగించారు బహిరంగసభలో శ్రీ గరటయ్యగారు ఉపన్యసించారు

8 మందిని అరెస్టుచేసి రాత్రికి ఫ్యాక్టరీలోనే లాకప్ చేసి మరునాడు ఉదయం ఒకతనిని వదలి మిగతా 7 గుర్ని ఒంగోలు సబ్ జైలులో పెట్టారు 6 గురు జామీనుపై విడుదలయ్యారు శ్రీ జాలయ్యగారు తమను అకారణంగా అరెస్టుచేసి పైగా కోర్టుచుట్టూ తిప్పటం వ్యతిరేకించి జామీను నిరాకరించారు.

15 ఆగస్టు

పెద్దాపురం

15 వ తేదీ కమ్యూనిస్టులకుమాత్రం 144 సెక్షను పెట్టారు 16, 17 కూడా అలాగే సభ జరుపుకోటానికి వీలులేకుండా చేశారు. 15 వ తేదీన కాంగ్రెసువారి సభకు 1000 వచ్చారు సభలో కమ్యూనిస్టులపై ధ్వజమెత్తడమే కాని ప్రజల సమస్యలనుగూర్చి ఒకమాటయినా లేదు 19 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యాన బహిరంగసభ ఏర్పాట్లుజరుగుతోంటే, నాటు పోలీసులు, అసలు పోలీసులుకూడా సభ జరగదనీ, రిజర్వ్వస్తోందనీ ప్రచారంచేశారు. అయినా సభకు 3000 మందికిపైగా ప్రజలు వచ్చారు సభలో ప్రభుత్వ తీవ్రనిర్బంధ విధానాన్ని విమర్శిస్తూ వక్తలు మాట్లాడిన తదుపరి 'తెలంగాణ గెరిల్లా' నాటకం ప్రదర్శింపబడింది. నాటుపోలీసులు కర్రలుతీసుకొని సభకు వచ్చికూడ ప్రజారక్షణ సభ్యులను చూచి వచ్చినత్రోవ పట్టారు.

సత్తెనపల్లి, మాదల, పణిదెం, మేడికొండూరు, గణపవరం, అప్పంపేట,వా సాముల, కనుమూరు, నందర్యాల, సంతజాగర్లమూడి, దాకారం, వేటపాలెం, నూనెపల్లి, వెలుగోడు, పల్లిపాడు, చింతపల్లిపాడు, గురిజవోలు, రావిపాడు. గొట్టిపాడు, ముట్లూరు, నిమ్మగడ్డవారిపాలెం మొదలగు అనేక గ్రామాలలో సభలు జరిపి వచ్చేసిన స్వాతంత్ర్యంయొక్క నిజస్వరూపం బట్టబయలు చేయబడింది. అన్నిచోట్ల వ్యతిరేకులు, కాంగ్రెస్ వాదులు, పోలీసులు, జండాలను పీకెయ్యటం, అరెస్టులు జరపటం జరిగింది మొత్తం, దాదాపు నూరుమంది ప్రజలు అరెస్టు చేయబడ్డారు

(వివరాలు వచ్చేసంచికలో)

నెల్లూరు విద్యార్థులపై పోలీసుల అత్యాచారాలు

8-8-48 న నెల్లూరు వి ఆర్.ఆర్ కాలేజి విద్యార్థులు 10 మంది యిందుపూరు గ్రామ పరిస్థితులు చూడటానికివెళ్ళి తిరిగి వస్తూండగా గ్రామభూస్వాములు రౌడీగుంపును తయారుచేసి రైటింగ్ జరుగుచున్నట్లుగా రిపోర్టుచేసి పోలీసులను తెప్పించి విద్యార్థులను అరెస్టు చేయించారు అందర్నీ బాగాకొట్టారు చోపంపోయే దొమ్మరిస్త్రీలను పిల్చి వారిని నిర్బంధించి విద్యార్థులపై ఉమ్మివేయించారు. జైలులో క్రిమినలుఖైదీలచే తిరిగి కొట్టించారు ఈవిషయాలు నెల్లూరు విద్యార్థులను ఉద్రిక్తపరుస్తున్నాయి

విద్యార్థిపై పోలీసుజులుం

మోపిదేవి గాంధి అనే విద్యార్థి 2-7-48 తేదీన అవనిగడ్డ కోర్టులో పనిఉండి వెళ్ళితే అరెస్టుచేశారు. మరునాడు సబ్ యినస్పెక్టరు

లాఠీలకు కళ్లులేవు - -

పిలిచి విద్యార్థి సంఘంలో పనిచేస్తున్నాడని కొట్టాడు. ముక్కు బ్రద్దలయి నెత్తురుకారే వరకు హింసించటం జరిగిందని తెలుస్తూంది

*　　*　　*

యిండ్ల సోదాలు

గూడూరులో సి. సి. సుబ్బయ్య, సూర్యనారాయణసింగుగార్ల యిండ్లను, వారి చుట్టు ప్రక్కనున్న ముస్లింల ఇండ్లను సోదాలు చేశారు. నిషిద్ధమైనవి ఏమీ దొరకలేదు. సుబ్బయ్యగారికోసం 6 నెలలనుంచి వెతికినా దొరకటంలేదట! సూర్యనారాయణ సింగు భార్యను సుబ్బయ్యగార్ని చూపించమని బెదిరించికూడా లాభంలేకపోయిందట. ఈసోదాలలో ఆర్ ఎస్. ఎస్ గూండాలు, సోషలిస్టులు, కాంగ్రెసువారుకూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది

*　　*　　*

అరెస్టులు

20-8-48 న గంపలగూడెంపై దాడిచేసి, బొమ్మగంటి వెంకటప్పయ్య వెనిగళ్ళ అప్పలాచార్యులుగార్లను అరెస్టుచేసి డిటెన్యూలుగా పంపారు.

10-8-48 న మధ్యాహ్నం 12 గంటలకు తిరువూరు తాలూకా కమ్యూనిస్టునాయకుడు సయ్యద్ సాలార్‌ని అరెస్టుచేసి 11-8-48 ఉదయం రాజమండ్రి జైలుకి డిటెన్యూగా పంపారు

18-8-48 న రాత్రి 7-30 గంటలకు జిల్లా కమ్యూనిస్టునాయకుల్లో ఒకరును, జిల్లా యువజన విద్యార్థినాయకులు అయిన శ్రీ కందాడ శేషాద్రిగారిని నెల్లూరులో అరెస్టుచేసి రాజమండ్రి జైలుకు డిటన్యూగా పంపారు

లింగాల: జూలై 25 వ తేదీన దారిన వెళ్లుతూన్న కావుల్లి రత్నాచారిని మద్దినేని సూర్యనారాయణ చూపెట్టి మక్కపేటలో అరెస్టు చేయించినాడు ఈయనను రాజమండ్రి డిటెన్యూగా పంపించినారు

అగస్టు 1 వ తేదీన మద్దినేని సూర్యనారాయణ గూండాలకు త్రాగబోయించి తమ్మిశెట్టి తిరపతయ్య (లోగడ ఖూనీచేసి శిక్ష పొందిన) అనే గూండాను రాత్రి 10 గంటలకు యలగందుల పానకాలు చేసేత పారిశ్రామికుడు యింటుపైకి బరిశె యిచ్చి పంపి ఇంటిలో రు 200 లు ఖరీదుచేయు సూ లు దోపిడి చేయించినాడు పోలీసు రిపోర్టు చేస్తే విచారించి గూండాను అరెస్టు చేసినారు. రెండవనాడు పానకాలును కమ్యూనిష్టు అని చెప్పి సూర్యనారాయణ అరెస్టు చేయించాడు.

*　　*　　*

పెదవడ్లపూడి 23-8 48

రాత్రి 2 గంటలకు గుంటూరు తాలూకా సర్కిల్ యిన్‌స్పెక్టరు రిజర్వుపోలీసులతో నూతక్కి, చిర్రావూరు గ్రామములమీద దాడిచేసి కమ్యూనిస్టులనే అనుమానముతో జొన్నల వెంకట్రామరెడ్డి, భీమరెడ్డి వెంకట్రామరెడ్డి, లక్ష్మారెడ్డి, మొక్కపాటి వెంకటేశ్వరరావు, మొక్కపాటి వెంకటసుబ్బయ్య, టి. రాఘవయ్య, యమ్. వెంకటేశ్వరరావు అను ఎనిమిదిమందిని అరెస్టుజేసి తీవ్రంగా కొట్టి మంగళగిరి సబ్‌జైలులో పెట్టారు.

*　　*　　*

15-8-48 తేదీ వుదయం 10 గంటలకు 30 మంది రిజర్వు పోలీసులు 20 మంది హోం గార్డులు కలిసి కప్పలదొడ్డిపై దాడిజరిపి 25 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేశారు బూరగడ్డ నరసింహారావు, బొమ్ము వీరయ్య వగైరా

అధికారానికి చెవులు లేవు

రైతులను పొలానవుండగా అరెస్టుచేశారు. సోషలిస్టులు, కమ్యూనిస్టులు, వూరేగింపులు మీటింగులు జరపరాదని 144 శెక్షన్ ప్రకటించారు అరెస్టుచేసిన వారినందరిని అపరిమితంగా కొట్టారు. యిదేమి కారణమనీ యిదేనా స్వతంత్ర్యంఅనీ అందరూ విస్తుపోతున్నారు

పెడనలో బళ్ళ మల్లయ్య అనే కమ్యూనిష్టును వాల్‌పోష్టర్లు వేశాడని, అరెస్టుచేశారు. పల్లి హనుమంతరావు, మునగాల రాజగోపాలంగార్ల యిండ్లపై ఎగురుతున్న ఎర్రజెండాలను లాగేసి ఇండ్లలో గల స్త్రీలను బెదిరించారు

రాజమండ్రిలో నిరంకుశ పరిపాలన

ఈనెల 14 వ తేది రాత్రి 10 గంటలకు 50 మంది పోలీసులు వీరభద్రపురంపై దాడిచేసి, రాజమండ్రి పట్టణ ప్రజానాయకుడు, జిల్లా కమ్యూనిస్టునాయకుడైన కామ్రేడ్ బాలాజీదాసుగారిని అరెస్టుచేశారు.

2 ఇదేరాత్రి కొత్తపేటలో ఇంకో పెన్న ముద్ద దొరుకుతుందేమోనని దాడిజరిపారు కాని .. పోలీసులు తమ పట్టీని గుర్తుకుతెచ్చుకొని, కట్టిచేతులతో పోకుండా నిద్రిస్తున్న 10 మందిని లారీలోవేసుకొని, హారన్ కొట్టకుండా స్టేషన్‌లో దింపివేశారు

3. తెల్లారితే "స్వరాజ్యం" తుమ్మలావలో పోలీసులదాడి రాత్రి 1½ గంటలకు, కామ్రేడ్ మోపాడ పైడయ్య యింటిపై దాడిచేసి నిద్రిస్తున్న శ్రీమతి సీతమ్మ (తుమ్మలావఏరియా మహిళానాయకులు) ముత్యాలు, ఆయన భార్య, వెంకట్రావుగార్లను అరెస్టుచేశారు

దౌర్జన్యంగాచేసిన యీ అక్రమ అరెస్టులు మర్నాటి "కాంగ్రెసు స్వరాజ్య" వూరేగింపుకు తొలిఅంకం అని ప్రజలుచెప్పుకొన్నారు.

24-8-48 న ఉప్పులూరుపై దాడిజరిపి 12 మందిని అరెస్టుచేశారు. అగస్టు 15 న కమ్యూనిస్టులు ఎర్రజండా ఎగరేయడంవలన అని తెలుస్తోంది పార్టీపైనగాని జెండాపైనగాని నిషేధంలేనిదే పోలీసుల ఈ వక్రచర్యలేమిటని ప్రజలనుకుంటున్నారు

[మొదటి పేజీ తరువాయి] తిరిగివెళ్ళే ఖాళీ విమానాలలో, ఈ ఆయుధాల, యంత్రాల కొనుబడికి అవసరమైన బంగారం ఎగుమతి చేయబడుతుంది ఈ పంపబడే బంగారమంతా అమెరికాలో నిల్వ చేయబడుతున్నది. ఈ కార్యక్రమాన్నంతటిని తన ప్లానుప్రకారం నడుపుటకు 50 కోట్ల విలువగల తన నగలను, బంగారాన్ని, నైజాం పాకీస్తానుకు అప్పు క్రింద యిచ్చాడు. ఈ విషయం సంస్థాన సైన్యాల సర్వసేనాధిపతి మిష్టర్ ఎల్. ఎడ్రూస్ తన మిలిటరీ ఉద్యోగులతో చర్చల సందర్భంలో వెళ్ళబెట్టాడు

నైజాం సైన్యాలకవసరమయిన ఆయుధాలను, మందుగుండు సామాగ్రినీ తయారు చేయుటకు, ఆయుధ కర్మాగారాలన్నీ పూర్తి వేగంతో నడుపబడుతున్నాయి జహన్నాయా బాగ్ గవర్నమెంటు తూటాల ఫ్యాక్టరిలో 303 తూటాలు తయారుచేస్తారు ఇచ్చట ప్రతిదినం 4, 5 వేల తూటాలు తయారు చేయబడుతున్నాయి.

గోలకొండ ఆయుధ కర్మాగారంలోగూడ యిదే జరుగుతుంది ఫ్యాక్టరీలోని ఒక సెక్షన్ లోనే, 4, 5 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు తయారయిన ఆయుధాలు గుట్టలు గుట్టలుగా నిలబెట్టబడి యున్నాయి యీ ఫ్యాక్టరీ దినానికి 4000—5000 తుపాకులను గూడ తయారుచేస్తుంది ఇచ్చట 303, స్టెన్, టామీ, బ్రెన్, తుపాకులు తయారుచేయబడుతున్నాయి

ఫోర్టు తుపాకి అనే ఒక కొత్తరకపు తుపాకిని ఒక అమెరికన్ చేత తయారు చేయబడుతున్నది ఈ గోల్కొండ ఆయుధ కర్మాగారంలోనే విమాన వ్యతిరేక ఫిరంగిగా పనికి వచ్చే బరువు తుపాకులుగూడా తయారు చేస్తున్నారు దీనికి కావలసిన తోటాలు, గుండ్లు, వందలసంఖ్యలో నిత్యం తయారు చేస్తున్నారు ఈతోటాలు యిచ్చటనే శుభ్రపర్చి, మెరుగుపెట్టి, కొద్దిమార్పులు మినహా నవీనమైనవిగా చేయబడుతున్నవి

ఈ ఫ్యాక్టరీ రక్షణకు అన్నివైపులా బరువు తుపాకులు అట్టిపెట్టబడినవి ఈఫ్యాక్టరీలో కార్మికులుగాయున్న వాండ్లలో 303 సెం తూటాలను తయారుచేస్తూ 800 మంది పఠానులు, 400 మంది ముస్లిం కాందిశీకులు యున్నారు.

ఫోర్టు తుపాకిని తయారుచేయటంలో గోల్కొండ ఫ్యాక్టరీయొక్క ప్రత్యేకత. తుపాకి వెడల్పుగల్గిన గొట్టంలో 22 ప్లేట్లు కల్గి, వివిధరకాల, తూటాలను ఉపయోగించుటకు సౌలభ్యంకల్గి యుంటుంది. ఈ తుపాకి అమర్చియున్న వివిధ ప్లేటుల సహాయంతో సామాన్య తూటాలనుండి 22 సెంటిగ్రాంకు వ్యతిరేక తూటాలవరకు ఉపయోగించవచ్చు

ఈ ఫ్యాక్టరీ క్రితం 4 సంవత్సరములనుండి యీ ఆయుధాల నిర్మాణంలో పనిచేస్తున్నది గత $1\frac{1}{2}$ సం॥ నుండి యీ ఫ్యాక్టరీ అదనంగా చాలా భాగాలు వృద్ధిచేసి పెద్దసంఖ్యలో ఆయుధాల, మందుగుండుసామాగ్రి తయారీ కార్యక్రమం కొనసాగించబడుతుంది

ఇంతేగాక యుద్ధకాలంలో తూటాల నిర్మాణానికని నిర్మించిన ఫ్యాక్టరీ గోల్కొండలో మరియొకటుంది. ఈ ఫ్యాక్టరీకూడా ప్రజాహంతకుడైన నైజాముకు మారణాయుధాలను తయారుచేస్తుంది.

సంస్థానంలో యితర ప్రదేశాలలో పనిచేసే కార్మికులకిచ్చే వేతనాలతో పోల్చిచూస్తే యీ ఆయుధ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు అత్యున్నతమైన జీతాలు యిస్తున్నారు. నేర్పరికాని పనివానికి కనీస జీతం రు 75 లు నేర్పరులైన కార్మికులకు రు 500 లు వరకు జీతం యివ్వబడుతుంది. ఈ జీతాలేగాక, కార్మికులకు ఉచితభోజనం, ఇండ్లు సప్లయి చేస్తున్నారు

ఈ సదుపాయాలకల్లా కార్మికులు చెల్లించవలసిన ముడుపు ఒక్కటే - ఫ్యాక్టరీ ఆవరణ దాటి బయటకు పోవీలులేదు.

ప్రత్యేక అవసరపరిస్థితులేర్పడ్డప్పుడు ఆయుధంగా ఉపయోగించుటకు, (మతకలహాలను రెచ్చగొట్టే వగైరా) యూనియన్ భాగాలనుండి రప్పించబడిన కాందిశీకులకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచబడుతున్నారు ఈ కాందిశీకుల సంఖ్య మొత్తం 3, 4 లక్షలుంటుంది.

—('పీపుల్సు ఏజ్' నుండి)

(24 వ పేజీ తరువాయి)

పంథాయేఃని వేరు చెప్పనవసరంలేదు. యీ సంవత్సర కాలంలో విద్యార్థుల తలిదండ్రుల ఆర్థిక పరిస్థితులు దుర్భరమైపోయాయి. ఈ దుర్భర పరిస్థితులలోనే పైనవచ్చి పడాయి ప్రభుత్వం నిర్ణయించిన అదనపు జీతాలు.

క్రితం సంవత్సరం ఉపాధ్యాయులజీతాల పెంపుదలపేరుతో ప్రభుత్వం జీతాలు పెంచింది. అప్పుడు (జులై 28, 1947) 60,000 మంది బొంబాయి విద్యార్థులు సమ్మెజేసి తమ నిరసనను తెలియజేశారు. కాని ప్రభుత్వం తనపంథా సవరించుకో నిరాకరించింది.

ఈ సంవత్సరం తిరిగి జీతాల పెంపుదలకు పూనుకొంది ప్రభుత్వం. యిప్పటి ప్రభుత్వపు ఉత్తరువు ప్రకారం 100 విద్యాలయాల్లో చదువుతున్న 60 వేలమంది విద్యార్థులు ఒక్కొక్కరు రు. 1-8-0 నుండి 3 రూపాయల వరకు తిరిగి అదనంగా జీతాలు కట్టవలసి వస్తుంది. తాము యిదివరకు విద్యావ్యాప్తికి దోహదమిస్తామని చేసిన వాగ్దానాలనెల్ల ప్రక్కకి నెట్టి నేడు విద్యార్థుల జీతాలను పెంచుతూ విద్యాలయాల్లోవున్న విద్యార్థులను ఆర్థికదుస్థితికి లోబరచి విద్యకు స్వస్తి చెప్పేటట్లు ప్రభుత్వం చేస్తున్నది. ఈజీతాల పెంపుదల ఒక్క సెకండరీ విద్యాలయాలకు మాత్రమే సంబంధించిందికూడ కాదు. ఇది విద్యావిధాన నిర్వహణాఖర్చు సంతటిని విద్యార్థుల తలిదండ్రులనుండి వసూలుచేయాలని, తద్వారా విద్య ధనికులబిడ్డలకు మాత్రమే అందుబాటులో వుండునట్లుచేయాలనే ప్రభుత్వ పంథాయొక్క ఆచరణమాత్రమే.

కార్మికవర్గ బాలురు రాత్రిపాఠశాలల ద్వారా సెకండరీ విద్యనుపొందే అవకాశాలున్న ఇండియాలోని కొద్ది ప్రదేశములలో బొంబాయి ఒకటి. షుమారు 10,000 మందికి పైగా ఫ్యాక్టరీలలోను, హోటళ్ళలోను పనిచేస్తున్న కార్మికవర్గ విద్యార్థులు యీ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థికంగా నిల్వలోనున్న కొన్ని స్వంత పాఠశాలలకు ధనసహాయంచేస్తుందిగాని యిటువంటి పాఠశాలలకు ఏమాత్రం సహాయంచేయటం లేదు. వీటిలో చాలావాటికి అవసరమైనంత మంది ఉపాధ్యాయులు కాని చదువుకొనుటకు వీలయిన భవనములు కాని లేవు. అందుచే వారు వరండాలలో చదువుకోవలసి వస్తున్నది. యీ సంవత్సరం యీ పాఠశాలల్లోకూడ జీతము రు 2-0-0 పెంచారు. ఈ అదనపు సుంకాన్ని కార్మికవర్గంనుంచి వచ్చిన విద్యార్థులు చెల్లించడం అసాధ్యం. రాత్రిపాఠశాలలకుచెందిన 5000 మంది విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు. విద్యార్థి ప్రతినిధివర్గంలోనున్న వీరిప్రతినిధి విద్యామంత్రికి జీతముల పెంపుదల తమవిద్యను ఎలా దెబ్బకొడుతున్నది తెలియజెప్పగా తనకే విషయాలేమీ తెలియవని, అందుచే మరొకసారి కలుసుకొనమని జవాబిచ్చారు.

సాంకేతిక కళాశాలకు చెందిన విద్యార్థుల పరిస్థితులేమిటి ? కాంగ్రెసునాయకులీనాడు సాంకేతిక విద్యా ప్రాధాన్యతను గురించి, సాంకేతిక విద్యాప్రావీణుల ఆవశ్యకతను గురించి, సాంకేతిక విద్యకు ప్రస్తుత ఆర్థిక పరిస్థితికిగల సంబంధాలను గురించి ఉపన్యాసాలివ్వడం అందరికీ తెలిసిందే. ఇదే సమయంలో యీ పెద్దలు విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనరాదనియు, తద్వారా తన శక్తిసామర్థ్యాలనువృధాచేసుకొనుటకన్న 'నిర్మాణపద్ధతులలో' దేశ అభివృద్ధికి పాటుబడుట విద్యార్థుల కర్తవ్యమని చెపుతున్నారు. ఈ 'పవిత్ర' ఉపన్యాసాలు చెపుతూనే సాంకేతిక విద్యావ్యాప్తికి ఏమీ చేయకపోగా - ఉన్న సావకాశాలనుగూడ అరికడుతున్నారు.

జులై 28 వ తారీఖున ప్రభుత్వము సాంకేతిక కళాశాలకు చెందిన 1000 మంది విద్యార్థులు సమ్మె చేశారు. ఈ కళాశాలలో జీతాలను రు 100 నుండి 200 కు ఒక్కసారే పెంచారు. దీనికితోడు హాస్టలు జీతం అదనంగా 14 రూపాయలును; అడ్వాన్సు రు 10 నుండి 50 రూపాయలకు పెంచారు. మెడికల్ కాలేజీ విద్యార్థుల జీతాలను 75% పెంచారు. రాజకుమారి అమృతకౌర్ (దేశవిద్యామంత్రిణి) భారతదేశంలో డాక్టర్ల ఆవశ్యకతను గురించి ఒకప్రక్క అంతర్జాతీయ సభలలో ఉపన్యాసాలిస్తూ రెండోప్రక్క జీతాలను పెంచి మధ్యతరగతి ప్రజానీకానికి వైద్య విద్యను పొందే అవకాశాలు లేకుండా జేస్తున్నారు. ఈ జులై 28 సమ్మెకు ఒకరోజు ముందు గవర్నమెంటు మెడికల్ కాలేజీ విద్యార్థుల జీతాల పెంపుదలకు వ్యతిరేకంగా సెక్రటేరియట్ భవనానికి వెళ్లారు. ఆరోగ్యశాఖా మంత్రి డాక్టరు గిల్డర్ వారి కోర్కెలు విషయమై కాలేజీకి వచ్చి ఆలోచిస్తానని వాగ్దానం చేసిన తరువాత విద్యార్థులు తమ ప్రదర్శనల విరమించారు. ఈ అనుభవములన్నింటినుంటి బొంబాయి విద్యార్థులు తమ పాఠాల నేర్చుకున్నారు. తమ మార్గాన్ని నిర్ణయించుకున్నారు. ఉపాధ్యాయుల జీతాలను పెంచుటకుగాను విద్యార్థుల జీతాలను హెచ్చుచేశాయనే ప్రభుత్వపు సాకులు ఎంతవరకు నిజమో నేటి ఉపాధ్యాయుల దారుణ పరిస్థితులనుబట్టి తెలుసుకోవచ్చును. ఉపాధ్యాయులుకూడ తమ కోర్కెలకొరకు పోరాటాలు నడుపుతూ విద్యార్థులలాగే అనేక నిర్బంధాలకు గురి అవుతున్నారు. కోట్లకొలది లాభాలు గడించే ధనికులమీద ఏవిధమైన చర్య తీసుకోకుండా విద్యార్థుల జీతాలను పెంచి విద్యాభివృద్ధి నరికట్టే ప్రభుత్వపు పంథాద్వారా తన ప్రజావ్యతిరేకధోరణిని మాత్రం బుజువు చేసుకుంటోంది. ప్రజావసరమైన కాగితము, గుడ్డ, కిరసిన్ మొదలగు వస్తువులమీద కంట్రోలు రద్దుచేసి, ప్రజలనిబ్బంది పరుస్తున్న ప్రభుత్వపాలసీలో, విద్యాభివృద్ధి నరికట్టే నేటి యీ ప్రభుత్వ చర్యలు ఒక భాగం మాత్రమే ! యీ విద్యా వ్యతిరేక పంథాతోనే ప్రభుత్వం విద్యావిధానాన్ని స్వలాభపరులైన ప్రయివేట్లు దోపిడికి వీలైన రంగంగా వదలి, విద్యావసరాలకన్న తన పోలీసురక్షణశాఖలకే హెచ్చుధనాన్ని ఖర్చు చేస్తుంది.

గత సంవత్సరము సంయుక్తమధ్యరాష్ట్రాల్లోను, కేరళ, బొంబాయిలలోను విద్యార్థులు ప్రభుత్వపు పాలసీకి వ్యతిరేకంగా అనేక ప్రదర్శనలు జరిపారు. సంయుక్తరాష్ట్రాలలో 700 మంది విద్యార్థులను అరెస్టు చేయటమే కాకుండా విద్యార్థులపై కాల్పులు కాల్చారు. మధ్యరాష్ట్రాలలో ఐక్యపోరాటాలు నడిపారు. ప్రభుత్వము విద్యార్థుల ఐక్యతాశక్తిని తట్టుకోలేక వచ్చే సంవత్సరము జీతాల పెంపుదలను రద్దుచేస్తానని వాగ్దానం చేసింది.

బొంబాయి విద్యార్థులు యీ ప్రభుత్వ విద్యావ్యతిరేక పంథా నిరసనోద్యమంలో నూతనదశ నందుకొన్నారు. విద్యార్థి కార్య

(మిగతా 6 వ పేజీలో)

(2 వ పేజీ తరువాయి)

బ్రిటిష్ పెట్టుబడిక్రింద నడుపబడుతున్న పరిశ్రమల స్వాధీనంచేసుకొన తిరస్కరించింది పైపెచ్చు భారతప్రజల కష్టార్జితమైన స్టర్లింగ్ నిల్వలుగూడ నేటి నవప్రభువులు, సామ్రాజ్య వాదులకు,ధారాదత్తంచేస్తున్నారు. సామ్రాజ్య వాదుల 'స్టర్లింగ్ ఏరియా'లో భాగస్వాము లుగావుండి భారత కోటీశ్వరుల లాభాలకు, నేటి కాంగ్రెస్ నాయకులు ప్రజల యీ హక్కులన్నెల్ల నీళ్ళకు వదిలారు భారత పెట్టుబడిదార్లు - అమెరికా మిలియనీర్ల ధాటికి కొట్టుకొనిపోకుండా, బ్రిటిషు సామ్రాజ్య వాదుల కొంగుకు వీరిని ముడిపెట్టుటకు, వారి లాభాలు నిలబెట్టుటకు, ఆగ్నేయఆశియా దేశాల దోపిడీలో, వీరుగూడా భాగం సంపాదించుటకు, ప్రభుత్వం యీ ప్రజావ్యతిరేక పంధాను అనుసరిస్తున్నది అధికారరీత్యా కామన్‌వెల్తులో యుండనట్లు ప్రకటింప కున్నను జరుగుతున్నదంతా ఇండియాను కామన్‌వెల్తులో అట్టిపెట్టుటకు మాత్రమే.

1929 నుండి కామన్‌వెల్తుతో సంబంధం లేని సర్వస్వతంత్రం కొరకు కాంగ్రెస్‌పోరాడుతుందన్న ప్రతిజ్ఞలు నేటి కాంగ్రెస్ నాయకులు అవతలనెట్టి, వెనకటి సామ్రాజ్యవాదులనే నేను కౌగలించుకొంటున్నారు భారత దేశంలో యుద్ధానంతరం వెలువడిన కార్మిక, కర్షక పోరాటాల ఉధృతం; పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థకు వ్యతిరేకంగాజరిగే పోరాటాలు నేటి, దోపిడీ ఆర్థిక స్థితిగతులనే నిలబెట్టి కంకణంకట్టుకున్న భారత కాంగ్రెసునాయకులకు- బెదురు కల్గించాయి. ఈ నూతన ప్రజా పోరాట ఉద్యమవెల్లువ, నిర్మూలనకు సామ్రాజ్యవాదులతో నేస్తం గలిసి, కామన్‌వెల్తులో భాగస్వాములుగాయుండి, తమ ప్రజావ్యతిరేక పోరాట పరిపాలనను గ్యారంటీ చేసుకొనదలంచారు. అందుచేత కాంగ్రెసు అనేక పర్యాయములు తిరస్కరించుతూ వచ్చిన, అధినివేశ ప్రతిపత్తి హోదా (Dominian statues)ను, నేడు,భారతదేశానికి, కాంగ్రెసునాయకులు అంగీకరించుతూ, దీనినే 'స్వాతంత్రం'క్రింద ముద్రవేస్తున్నారు

1929 సం॥నుండి భారతదేశం సంపూర్ణ స్వతంత్రం కొరకు, భారత ప్రజలు చేసిన త్యాగాలు భారత యువకులు కార్చిన రక్తం, అధికార అంధకారంలో నాయకులు మరచిపోవచ్చు. తమ స్వప్రయోజనాలకొరకు వెనుకటి ప్రతిజ్ఞలనెల్ల కాదనవచ్చు. తమ ప్రతిజ్ఞలను, ఎన్నికల ప్రణాళికను, అమలు జరుపమన్న ప్రజల తుపాకిగుండ్ల కాహుతి చేయవచ్చు. కాని భారత ప్రజలు, యువకులు, సంపూర్ణ స్వాతంత్ర్యాలకొరకు,ప్రాణాలొడ్డిన విప్లవవీరుల నెట్లు మరవగలరు ? 1929 సం। సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిజ్ఞననుసరించి, భారతదేశం బ్రిటిషు కామన్‌వెల్తునుండి వేరుపడాలని కోరవలసియుంది సామ్రాజ్యవాదులతో చేసుకొన్న మిలిటరీ, ఆర్థిక సంధులను రద్దుచేసి, సామ్రాజ్య వ్యతిరేక పంధాను తీసుకొను ప్రజా ప్రభుత్వంకొరకు, భారత ప్రజలు, యువకులు పోరాడవలసియుంది ఇదే రాజ్యాంగపరిషత్తు సమావేశమవనున్న సమయమున యువకుల పవిత్రకర్తవ్యం. ఇదే భారత దేశ సర్వ స్వతంత్రం (కామన్‌వెల్తుతో ఎట్టి సంబంధంలేని) కొరకు ప్రాణాలర్పించిన వీరులకు స్మృతిచిహ్నం !

కేరళ కమ్యూనిష్టు నాయకుడు

శ్రీ కృష్ణపిళ్ళై మరణం

★

ఆగస్టు 19 న అలప్పె గ్రామ సమీపంలో కేరళ కమ్యూనిష్టు కమిటీ కార్యదర్శి శ్రీ పి కృష్ణపిళ్ళై పాము కాటువల్ల మరణించారు. వీరిని పట్టుకోవాలి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించికూడా ఇంతవరకువిఫలమయింది.కొచ్చిన్ కమ్యూనిష్టు కమిటీ సమావేశమై అజ్ఞాతవీరుడు కృష్ణ పిళ్ళైకు జోహార్లర్పించింది

జూనియర్, ఎం. ఎల్. ఏ. లపై

శిక్షణ చర్య

కంభంపాటి సత్యనారాయణ (జూనియర్) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గార్లను కమ్యూనిష్టు పార్టీనుండి తొలగించినట్లు యీ మధ్య దినపత్రికలలో ప్రకటించ బడినది. దానిపై అనేకమంది ప్రజా సేవకులు "మీరేమైనా తెలుపగలరా" అని మా కార్యాలయానికి వ్రాస్తున్నారు కంభంపాటి సత్యనారాయణ గార్ని రాష్ట్ర కమిటీ సభ్యత్వంనుంచి తొలగించారుగాని సాధారణ సభ్యంత్వంనుంచి గాదని, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగార్ని యింతవరకు తాత్కాలికంగా సస్పెండు చేయుటం మాత్రమే జరిగిందని తెలుస్తోంది

—సంపాదకుడు.

తెలంగాణ వీరత్వం
రజాకార్ల మరణం

గ్రామం	చచ్చినవారి సంఖ్య
గుండలాంపల్లి	38
పెనుగోడు	2
అనంతల్లు	1
కొట్టాల	9
(ఖీరుకాక 10 మందికి చచ్చేదెబ్బలు)	
,,	4
మలకపేట	
(హైద్రాబాద్‌కు 12 మైళ్లు)	6
దిండిగూడెం	
(హైద్రాబాద్‌కుచాలాసమీపం)	2
సిద్ధపేట	2
మాంజాల	3
రాయగిరి	3
పాల్వంచ	15

పై వివరాలు భువనగిరి, ఆదిలాబాద్ ప్రాంతాలవి, మాకు వచ్చిన వివరాలుఇవి. ఇంతకన్నా ఎన్నోరెట్లు పోరాటం జరుగుతోంది ఈసంఖ్య 30-6-48 నుంచి 8-8-48 వరకు వచ్చిన వార్తలనుంచి సేకరించబడింది. ఈకాలంలో చనిపోయిన ప్రజాసైనికులు 18 మంది మాత్రమే. —సం.

30,000 బొంబాయి విద్యార్థుల సమ్మె

జీతాల పెంపుదలకు వ్యతిరేకంగా —

ఆది జూలై 23 బొంబాయి విద్యార్థి సంఘము పిలుపునందుకొని అన్ని తరగతులకు చెందిన 30,000 మంది విద్యార్థులు సమ్మెకు దోహదమిచ్చారు. ఆరోజే బొంబాయిలోను బొంబాయికి సమీపంలోనున్న థానా, కళ్యాణ్ మొదలయిన ప్రదేశములలోకూడ విద్యార్థుల న్యాయమైన కోర్కెలను బలపరుస్తూ సమ్మె చేశారు.

దక్షిణ బొంబాయిలో సమ్మె జయప్రదంగా జరిగింది. కొద్దికొద్ది ప్రదర్శనలు ఉదయం గం|| 6 30 నుండి ప్రారంభమయాయి. చిన్న చిన్న జట్లక్రింద విద్యార్థులు వూరేగింపులు ప్రారంభించారు. ఈజట్లు ప్రథమంగా 'కల్బాదేవీ' హైస్కూలు ప్రొప్రయిటరీ స్కూలు నుంచి బయలుదేరాయి. ప్రిన్సిపాలులు విద్యార్థులను లొంగదీయుటకుగాను విశ్వప్రయత్నములు చేశారు. కాని ప్రిన్సిపాలుల బెదరింపులకు ఏ విద్యార్థి లొంగలేదు. విద్యార్థులు వూరేగింపులలో స్కూలు, స్కూలుకు వెళ్ళి, సభలు జరుపుచు యితర విద్యార్థులలో ఉత్సాహాన్ని రేకెత్తించి వారినికూడ తమ వుద్యమంలో కలుపుకొని పోవుచుండిరి. విద్యార్థులు విజయోత్సాహంతో ముందుకు సాగిపోతూ నినాదాలతో ఆకాశాన్ని ప్రతిధ్వనింపజేశారు.

ఉత్తర బొంబాయిలో ప్రభుత్వ నిర్బంధం కేంద్రీకరింపబడింది. దీనికితోడు ఇచ్చట సమ్మెను విచ్ఛిన్నం చేయుటకు కొందరు విద్యార్థి కాంగ్రెసునాయకులు, రాష్ట్రీయ సేవాదళంవారు, లోకసేనవారు తీవ్రముగా పాటుపడ్డారు. వీరు సమ్మె విచ్ఛిన్నానికి ఎంత ప్రయత్నించినా ఇక్కడకూడా వేలమంది విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు. స్త్రీ విద్యాలయాలనుండి హెచ్చుమంది విద్యార్థినులు యీ పరిస్థితుల నెదిర్చి సమ్మెలో పాల్గొన్నారు.

ఉదయం 11 గం|| వేళ 2000 మంది విద్యార్థులు విక్టోరియా మైదానంలో గుమిగూడారు. పోలీసులు లాఠీచార్జీ, కాల్పులతో విద్యార్థులను బెదరింపజూచారు కాని ఫలితంశూన్యం. యీ పైసంఘటనజూచిన ప్రజలు—ముఖ్యంగా మధ్యతరగతి వుద్యోగులు ప్రభుత్వవిధానంపట్ల తమ అసహ్యాన్ని వెలిబుచ్చారు.

కేంద్రక వూరేగింపులో 400 మంది విద్యార్థులు, ప్రధానమంత్రి, విద్యాశాఖామంత్రి అయిన బి. జి. ఖేరును కలుసుకొనేందుకు సెక్రటేరియట్ భవనంవద్దకు రాయబారంగ వెళ్ళారు. విద్యార్థులు గంటలతరబడి కుంభవర్షంలో నిలుచున్న తర్వాతగాని విద్యామంత్రి విద్యార్థి ప్రతినిధులను చూచుటకంగీకరించలేదు. విద్యార్థి ప్రతినిధివర్గం వుపాధ్యాయుల జీతాన్ని పెంచుటకవసరమైన అదనపు ఖర్చులను, ప్రభుత్వం పరిశ్రమలను జాతీయం చేయుటద్వారాను, ధనికులపై హెచ్చుపన్నులు విధించుటద్వారాను సంపాదించవచ్చుగాని — తమబోటి మీద విద్యార్థుల జీతాలు పెంచి తమ చదువులకే స్వస్తిచెప్పవలసివచ్చే పరిస్థితులను కలిగించటం విద్యాభివృద్ధికి తోడ్పడదు అని మంత్రికి విన్నవించారు. విద్యార్థుల యీసూచనలతో విద్యాశాఖామంత్రి ఖేర్ మండిపడుతూ కర్రకుంకలైన మీరు మాకు ఆర్థికశాస్త్ర[illegible]ములను బోధించ ప్రయత్నించనవసరములేదు "మాకు మా ఆర్థికశాస్త్రవేత్తలున్నారు" అని అన్నాడు.

విద్యార్థులు "అవును, వున్నారు మీ ఆర్థికశాస్త్రవేత్తలంతా ఆ మలబారు కొండల్లో నివసిస్తుంటారు" అని జవాబిచ్చారు. (బొంబాయిలోని కోటీశ్వరులు హెచ్చుభాగం యీ మలబారు కొండలలో నివసిస్తారు)

సంవత్సరంనాడు జరిగిన ఆగష్టు 15 న తమకు స్వతంత్రము వచ్చిందని మురిసిపోతూ వుత్సాహంతో, ప్రదర్శనములలో పాల్గొన్న విద్యార్థులు నేడు 'స్వతంత్ర్యప్రభుత్వం' యొక్క లారీలను తుపాకులను ఎదిర్చి



యీ ప్రదర్శనలకు ఎందుకు పూనుకున్నారు? ఈ ప్రశ్నకు జవాబు ప్రభుత్వం యీ సంవత్సరకాలంలో అనుసరించిన ప్రజాసామాన్య అవసరాలను ప్రక్కనపెట్టి ధనికవర్గాల లాభాలకు తోడ్పడే ప్రజావ్యతిరేక (— మిగతా 22 వ పేజీలో —)

Edited, Printed & Published by N V Narayana from Navayuga office